
# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



కడప | సంపుటి:01 | సంచిక:148 | మంగళవారం | ఏప్రిల్ 22, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa, Kakinada,Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana




# బియ్యం మాఫీయా గాళ్లకు కళ్లెం వేయలేరా...!?

-మాఫీయా గుట్టువిప్పితే దాడులు చేసినా పట్టించుకోరా..?
-డాన్,డాన్ సైన్యమంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తుంటే..
-తిరువూరు దాడి చేసినా దండన లేక పోయే...
-పేదవాడి బియ్యం పట్టుబడినా చర్యలు శూన్యమే...
-లారీలకు లారీలు పట్టుబడుతున్నా ఉలుకు పలుకు లేకపోతుంటే..
-రేషన్ మాఫీయా అన్నది ఉన్మాదం లా ...
-పేదవాడి పేరు చెప్పి పంది కొక్కుల పాలు చేస్తుంటే...

-నిఘా వ్యవస్థ లకు చేస్తలుడిగి ఉన్నాయా...
-ప్రభుత్వ జీతాలు ఇచ్చేది దేనికోసం...
-పేదవాడి పొట్ట కొట్టడానికా ఈ పెద్ద పెద్ద అధికార యంత్రాంగం...
-సమాచారం ఇస్తేనే పట్టుకుంటారా...
-లేదంటే సంచులు నింపుకునే పనిలో ఉంటారా...
-షిప్ ను సీజ్ చేస్తే సరుకు ఆగిపోతుందా...
-మాఫీయా గాళ్ల మామూళ్ల మత్తు అంత బాగుందా...
-45 రూపాయలు పెట్టి ఉచితం ఇస్తే... ఎనిమిది రూపాయలకు అమ్ముకుంటున్నారంటే...
-లోపం ఎక్కడుంది...ఆచరణలోనా..అమలు లోనా..
-సైకిల్ దొంగకు ఉన్న శిక్ష బియ్యం దొంగకు లేకపోయేనే..
-కడుపు కోసం కన్నం వేస్తే కట కటాల పాలు అవుతుంటే ..
-కోట్ల కోసం కోటా బియ్యం కొల్లగొడుతుంటే కనిపించదా...
-సొంత డబ్బా కోసం మీడియా కావాలి...
-అదే మీడియాలో కథనాలు రాస్తే కళ్ళకు గంతలు కట్టుకుంటారా...
-గన్నీ బ్యాగులతో దొరుకుతుంటే అడ్డుకట్ట వేయలేక పోతుంటే...
-ఈ అధికార వ్యవస్థ గాడి తప్పలేదంటారా...
-గూండాలకు గులాం గిరి చేసే గవర్నమెంట్ అవసరమా..
-గరీబోడికి గుప్పెడు మెతుకులు కూడా ఇవ్వలేరా..
-ఇదేమి ప్రభుత్వం...ఇంకెందుకు ఈ అలసత్వం...






(రామ మోహన్ రెడ్డి,సంపాదకులు)

"లచ్చులో లచ్చన్నా...
ఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయేఎయ్...
అరెరెరె లచ్చులో లచ్చన్నా
ఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయే
లచ్చులో లచ్చన్నా
ఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయేలచ్చులో లచ్చన్నా ఏయ్.."అని ఒసేయ్ రాములమ్మ సినిమా లో వందేమాతరం శ్రీనివాస్ వినిపించిన విధంగా నేడు ఈ బియ్యం మాఫీయాగాళ్ల చేతిలో పేద ప్రజల జీవితాలు కూడా ముష్టి బ్రతుకులు గా మారుతున్నాయి.గుమస్తా నుంచి మాఫీయా గా ఒకడు మారితే ఇంకొకడు రౌడీయిజం చేస్తూ గుండా గిరి లాగా దాడులకు దిగుతూ పట్ట పగలు పెద్ద పెద్ద లారీలతో ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటే చేతకాని అధికార వ్యవస్థ లు చేస్తాలుడిగి పోతుంటే ఈ బియ్యం మాఫీయా గాళ్ళు చెలరేగి పోతు పేదవాడి పొట్టకొట్టి బ్రతుకుతూ ఉన్నారు.డాన్ లంటూ ప్రచారం, యువగలం అంటూ సోసియల్ మీడియాలో చక్కర్లు కొట్టిస్తూ చిల్లర వేషాలకు దిగుతున్న సంబందిత అధికారులు చూస్తూ మౌనంగా ఉన్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి.వీరి బాగోతాలు ఒక్కొక్కటిగా వచ్చే సంచికలో ..

# వచ్చే వెయ్యి సంవత్సరాల భవితను తీర్చిదిద్దనున్న మా విధానాలు



**-తమ ప్రభుత్వం వాటిని రూపొందిస్తోంది**
**-సివిల్ సర్వీసెస్ దినోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ : తన ప్రభుత్వం రూపొందిస్తున్న విధానాలు వచ్చే వెయ్యి సంవత్సరాల భవిష్య త్తును తీర్చిదిద్దబోతున్నాయని ప్రధాని నరేం ద్ర మోడీ సోమవారం ఉద్ఘాటించారు. సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, భారత సంపూర్ణ అభివృద్ధి అంటే ఏ గ్రామమూ, ఏ కుటుంబమూ, ఏ పౌరుడూ వెనుకబడి ఉండకపోవడం అని చెప్పారు. 'మేము ఇప్పుడు రూపొందిస్తున్న విధానాలు, మేము తీసుకుంటున్న నిర్ణయాలు వచ్చే వెయ్యి సంవత్సరాల భవిష్యత్తును తీర్చిదిద్దబోతున్నాయి' అని ఆయన సూచించారు. భారత ఆకాంక్షపూరిత సమాజం యువజనులు, రైతులు, మహిళలు దాని కలలు ఎన్నడూ కనని వినని రీతిలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నాయని మోడీ చెప్పారు. 'ఆ అసాధారణ ఆకాంక్షల సాఫల్యానికి అసాధారణ వేగం ఆవశ్యకం' అని ఆయన తెలిపారు. పథకాలు ఎంత ప్రగాఢంగా ప్రజలను చేరుకుంటున్నాయో, అట్టడుగున వాటి అసలు ప్రభావం ప్రభుత్వంలో నాణ్యతను నిర్ధారిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. గడచిన పది సంవత్స రాల్లో భారత్ ఎంతగానో పరివర్తనం చెందిం దని ఆయన చెప్పారు. 'పాలన, పారదర్శకత, ఆవిష్కరణల్లో భారత్ కొత్త కొలబద్దలు నెలకొల్పుతోంది' అని ఆయన తెలిపారు. సాంకేతికత శకంలో పాలన వ్యవస్థల నిర్వహణ గురించి కాదని, అవకాశాల పెంపుదల గురించి అని మోడీ పేర్కొన్నారు. 2023లో భారత్ ఆతిథ్యం వహించిన జి20 శిఖరాగ్ర సదస్సు గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, 'జన్‌భాగీదారీ' (ప్రజా భాగస్వామ్యం) దృక్పథం ఆ సదస్సును ప్రజా ఉద్యమంగా మార్చిందని, ప్రపంచం గుర్తించిందని తెలిపారు. 'భారత్ పాల్గొంటుండడమే కాకుండా సారథ్యం వహిస్తోంది' అని ఆయన చెప్పారు. నిరుపేదల సమస్యల పట్ల సున్నితంగా వ్యవహరించాలని, వారి మాటలు ఆలకించాలని, వారి మనోభావాలను మన్నించాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కూడా ప్రభుత్వ అధికారులను మోడీ కోరారు.

# బంగారం రేటుకు రెక్కలు.. 10 గ్రాములు రూ.లక్ష

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-



బంగారం కొనుగోలు సామాన్యులకు మరింత కష్టతరం అవుతోంది. రోజురోజుకి బంగారం ధరలు అకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా బంగారం ధరకి మరోసారి రెక్కలు వచ్చాయి. 10 గ్రాముల బంగారం ధర పన్నులతో కలిసి అక్షరాల లక్ష రూపాయిలను తాకింది. సోమవారం ఒక్కరోజే బంగారం రూ.2,350 పెరిగింది. దేశంలో పసిడి ధర ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. అమెరికా-చైనా సుంకాల యుద్ధం వల్ల బంగారం ధరలు పెరిగిపోయాయి. దీంతో డాలర్ బలహీనపడి.. మదుపర్లు బంగారంపై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం సోమవారం 3,405 డాలర్లకు చేరింది. దీన్ని అనుసరించి సోమవారం సాయంత్రం 5.30 గంటలకు 24 క్యారెట్ల బంగారం రూ.1,00,016కు చేరింది. ఈ ఏడాదిలో బంగారం దాదాపు రూ.20వేలకు పైగా పెరగడం గమనార్హం.

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత



వాటికన్: క్రైస్తవ మతగురువు పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూశారు. ఈ విషయాన్ని వాటికన్ అధికారికంగా ధృవీక రించింది. ఫిబ్రవరిలో శ్వాసకోస సమస్యలతో పోప్ ఆస్పత్రిలో చేరారు. వాటికన్ సిటీలోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. 1936 డిసెంబర్ 17న అర్జెంటీనాలో ఆయన జన్మించారు. 2013 మార్చి 13న ఆయన 266వ పోప్‌గా ఎన్నిక య్యారు. అమెరికా నుంచి పోప్‌గా ఎన్నికైనా మొట్టమొదటి వ్యక్తిగా పోప్ నిలిచారు. ఈస్టర్ సందర్భంగా ఆదివారం ఆయన సందేశం కూడా ఇచ్చారు. పోప్ మృతితో ఆయన క్రైస్తవులు శోకసంద్రంలో మునిగిపోయారు. తదుపరి పోప్‌ను రహస్య ఓటింగ్ ద్వారా కార్డినల్స్ కాలేజ్ ఎంపిక చేయనుంది.

# నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం

**-తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి**
**-జపాన్ వ్యాపారవేత్తలను ఆహ్వానించిన ముఖ్యమంత్రి**
**-ఒసాకా ఎక్స్ పోలో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్**



2

# 202 మీటర్లు పూర్తైన పోలవరం డయాఫ్రమ్ వాల్

**-డయాఫ్రమ్ వాల్ తో పాటే సమాంతరంగా ఈ సి ఆర్ ఎఫ్ పనులు**
**-2027 చివరి నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం**

ప్రజాభూమిప్రతినిధి,రాజమండ్రి

పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ కు సంబంధించి ఇప్పటివరకు 202 మీటర్ల నిర్మాణం పూర్తయి నట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం రాజమండ్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాఫ్రం వాల్ జగన్ పాలనలో విధ్వంసానికి గురికాగా నేడు కూటమి ప్రభుత్వంలో నిర్మాణం దశగా పనులు సాగుతున్నాయన్నారు. కొత్తగా డయా ఫ్రమ్ వాల్ నిర్మాణ పనులను 990 కోట్లతో జనవరి 18న మొదలుపెట్టామని తెలిపారు.

మిగతా 2లో




# ఇసి రాజీ పడిందన్నది సుస్పష్టం

**-కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ మహారాష్ట్ర ఎన్నికల వోట్ల లెక్కింపుపై తీవ్ర ఆరోపణలు**
**-రెండు గంటల్లో 65 లక్షల వోట్లు పోల్ కావడం అసాధ్యమని వ్యాఖ్య**
**-విదేశీ గడ్డపై రాహుల్ విమర్శలపై మండిపడిన బిజెపి**
**-రాహుల్ ఒక 'దేశద్రోహి' అన్న బిజెపి**



2

# ఎపి, తెలంగాణ హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీ



న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో మరోసారి జడ్జీల బదిలీ జరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో హైకోర్టుల న్యాయమూర్తులను సుప్రీంకోర్టు బదిలీ చేసింది. కొలీజియం సిఫార్సుల మేరకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.శ్రీసుధ.. కర్ణాటక హైకోర్టుకు, జస్టిస్ కె.సురేందర్.. మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేశారు.

# నక్సలిజం నిర్మూలన దిశగా మా అడుగులు ఆగవు

**-ఝార్ఖండ్‌లో తాజా ఎన్‌కౌంటర్ నేపథ్యంలో హోమ్ మంత్రి అమిత్ షా**
**-బోకారో జిల్లాలో ఎన్‌కౌంటర్‌లో 8 మంది నక్సల్స్ హతం**
**-వారిలో అగ్రశ్రేణి నక్సల్‌పై కోటి రూపాయల రివార్డు**



న్యూఢిల్లీ: నక్సలిజం నిర్మూలనకు తమ ప్రభుత్వ నిబద్ధత కొనసాగుతుందని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా సోమవారం స్పష్టం చేశారు. ఝార్ఖండ్‌లో భద్రతా దళాలతో సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది నక్సలైట్ల వధ నేపథ్యంలో హోమ్ శాఖ మంత్రి ఆ వ్యాఖ్యలు చేశారు. ఝార్ఖండ్ బొకారో జిల్లాలో సిఆర్‌పిఎఫ్ కోబ్రా కమాండోలు, పోలీసులతో ఎన్‌కౌంటర్‌లో తన తలపై కోటి రూపాయల రివార్డు ఉన్న తీవ్రవాదులు అగ్ర శ్రేణి కేంద్ర కమిటీ సభ్యునితో సహా ఎనిమిది మంది నక్సల్స్ హతులయ్యారు.

మిగతా 2లో

ప్రజాభూమి

**కొత్త పోప్ ఎన్నికలో ఓటు వేయనున్న నలుగురు భారతీయ కార్డినల్స్ !**

కార్డినల్స్ ఫెర్రావ్, క్లీమిస్, ఆంథోనీ పూల, కూవక్కాడ్ కు ఓటు హక్కు క్యాథలిక్ క్రైస్తవుల అధినేత పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూశారు. వాటికన్‌లోని కాసా శాంటా మార్తాలోని తన నివాసంలో ఈస్టర్ సోమవారం నాడు ఆయన తుది శ్వాస విడిచినట్లు వాటికన్ వర్గాలు ధృవీకరించాయి. ఆయన మరణంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సమాజం శోకసంద్రంలో మునిగిపోయింది. పోప్ ఫ్రాన్సిస్ మృతి నేపథ్యంలో వాటికన్‌లో తొమ్మిది రోజుల పాటు అధికారికంగా సంతాప దినాలు పాటించనున్నారు. దీనిని 'నోవెండియేల్'గా పిలుస్తారు. ఈ పురాతన రోమన్ సంప్రదాయాన్ని వాటికన్ ఇప్పటికీ ఆచరిస్తోంది.ఈ సంతాప దినాలు ముగిసిన వెంటనే, కొత్త పోప్‌ను ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అర్హులైన కార్డినల్స్ 'కాంక్లేవ్'గా పిలిచే ప్రత్యేక సమావేశంలో పాల్గొని తదుపరి పోప్‌ను ఎన్నుకుంటారు. ఈ అత్యంత కీలకమైన ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే నిశ్శబ్దంగా ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పోప్ ఎన్నికలో ఓటు వేసేందుకు అర్హత కలిగిన కార్డినల్స్ సంఖ్య 135గా ఉంది.ఈ ఎన్నికలో నలుగురు భారతీయ కార్డినల్స్ కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోనుండటం విశేషం. గోవా, డామన్ ఆర్చ్ బిషప్ కార్డినల్ ఫిలిప్ నెరి ఫెర్రావ్ (72), హైదరాబాద్ ఆర్చ్ బిషప్ కార్డినల్ ఆంథోనీ పూల (63), తిరువనంతపురం మేజర్ ఆర్చ్ బిషప్ కార్డినల్ బసేలియోస్ క్లీమిస్ తొట్టుంకల్, వాటికన్‌లోని మతాంతర సంప్రదింపుల విభాగం ప్రిఫెక్ట్‌గా పనిచేస్తున్న కార్డినల్ జార్జ్ జాకబ్ కూవక్కాడ్ (51) ఈ నలుగురిలో ఉన్నారు.

# నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామికవేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్ పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు.

'హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగు మతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకొండి..' అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణతో పాటు ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్ లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు ఆర్ఆర్ఆర్కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు. నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు

# ఇసి రాజీ పడిందన్నది సుస్పష్టం

బోస్టన్/ న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్ (ఇసి) పూర్తిగా 'రాజీ పడింది' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ యుఎస్‌లో ఒక కార్యక్రమంలో ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో హాజరైన వోటర్ల గణాంకాలను రాహుల్ ఉటంకిస్తూ ఎన్నికల కమిషన్‌పై విరుచుకుపడ్డారు. ఆయన ఆరోపణలకు బిజెపి తీవ్రంగా స్పందించింది. రాహుల్‌ను ఒక 'దేశద్రోహి'గా బిజెపి అభివర్ణించింది. తాను గతంలో కూడా ఈ అంశాన్ని లేవనెత్తానని చెప్పిన రాహుల్ 'అసలు వ్యవస్థలోనే ఏదో లోపం ఉంది' అని ఆరోపించారు. అయితే, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యతో ఆయన విమర్శను బిజెపి ముడిపెట్టింది. రాహుల్ విదేశీ గడ్డపై దేశీయ వ్యవస్థలను 'అవమానించడమే' కాకుండా, అవినీతికి కూడా పాల్పడ్డారని పార్టీ ఆరోపించింది. రాహుల్, ఆయన తల్లి 'నిధుల స్వాహా'కు 'జైలుకు వెళతారు' అని బిజెపి సూచించింది. యుఎస్ చేరుకున్న రాహుల్ గాంధీ ఆదివారం బోస్టన్‌లో ఒక కార్యక్రమంలో ఆ వ్యాఖ్యలు చేశారు. మామూలుగా చెప్పాలంటే మహారాష్ట్రలో ఉన్న వయోజనుల సంఖ్య కన్నా అధికంగా అసెంబ్లీ ఎన్నికల్లో వోట్లు పడ్డాయని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ ఆరోపించారు. 'ఎన్నికల కమిషన్ మాకు సాయంత్రం 5.30 గంటలకు వోటింగ్ గణాంకాలు ఇచ్చింది. సాయంత్రం 5.30 గంటలు, రాత్రి 7.30 గంటల మధ్య 65 లక్షల మంది వోటర్లు వోటు వేశారు. అలా జరగడం భౌతికంగా అసాధ్యం. ఒక వోటర్ వోటు వేయడానికి సుమారు మూడు నిమిషాలు పడుతుంది. మీరు లెక్క వేస్తే తెల్లవారు జామున 2 గంటల వరకు వోటర్ల లైన్లు ఉన్నాయని అర్థం. కానీ అది జరగలేదు' అని ఆయన చెప్పారు. 'మేము వీడియోగ్రఫీ కోసం అడిగినప్పుడు వారు నిరాకరించడమే కాకుండా మేము వీడియోగ్రఫీ కోసం అడిగే వీలు లేకుండా చట్టాన్ని కూడా మార్చారు' అని రాహుల్ ఆరోపించారు. 'ఇసి రాజీ పడిందనేది సుస్పష్టం. వ్యవస్థతోనే ఏదో లోపం ఉందనేది కూడా సుస్పష్టం. నేను ఇది ఎన్నో సార్లు చెప్పాను' అని రాహుల్ తెలిపారు. నిరుడు నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి శివసేన ఎన్‌సిపి కూటమి మహాయుతి కాంగ్రెస్, ఎన్‌సిపి(ఎస్‌పి), శివసేన (యుబిటి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) కూటమిని చిత్తు చేసింది. ఇసిపై రాహుల్ వ్యాఖ్యలను బిజెపి ఎంపి, జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా తీవ్రంగా ఆక్షేపిస్తూ, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యపై ఆగ్రహాన్ని ఆయన ఇసిపై వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. 'అలా చేయడం వల్ల ఏమీ జరగదు. ఇడి మిమ్మల్ని వదలిపెట్టదు. సంస్థలు వాస్తవాల ఆధారంగా పని చేస్తుంటాయి, నేషనల్ హెరాల్డ్ వ్యవహారం అందరికీ తెలిసినదే. నేరం దృష్టా మీరు, మీ తల్లి అరెస్టయి జైలుకు వెళతారు' అని సంబిత్ పాత్రా ఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల గోష్ఠిలో చెప్పారు. రాహుల్ గాంధీ, ఆయన తల్లి సోనియా గాంధీ ఇద్దరూ ఈ కేసు సందర్భంగా జైలుకు వెళతారు' అని ఆయన స్పష్టం చేశారు. 'విదేశీ భూభాగంపై భారతీయ సంస్థలను, భారతీయ ప్రజాస్వామ్యాన్ని మీరు అవమానిస్తున్నందుకే కాకుండా నేషనల్ హెరాల్డ్ కేసులో కోట్లాది రూపాయల దేశం సొమ్మును మీరు, మీ తల్లి స్వాహా చేసినందుకు కూడా మీరు దేశద్రోహి. మీరు, మీ తల్లి దీనితో తప్పించుకుపోలేరు' అని పాత్రా అన్నారు. రూ. 988 కోట్ల మేరకు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతరులపై ఇడి న్యూఢిల్లీలోని ఒక ప్రత్యేక కోర్టులో ఇటీవల ఒక చార్జిషీట్ దాఖలు చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ)లోని వివిధ సెక్షన్ల కింద కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను నంబర్ 1, 2 నిందితులుగా పేర్కొంటూ ప్రాసిక్యూషన్ ఈ నెల 9న ఫిర్యాదు దాఖలు చేసింది. రాహుల్ గాంధీ శనివారం రాత్రి బోస్టన్ చేరుకుని వాణిజ్యవేత్తలు, భారతీయ సమాజం సభ్యులతో సమాలోచనలు ప్రారంభించారు. ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తారు. రాహుల్ అక్కడ ప్రసంగించి, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులతో ముఖాముఖి సాగిస్తారు.




## వ్యాన్స్ గో బ్యాక్ భారతదేశం అమ్మకానికి లేదు

ప్రజాభూమి పలాస:

పలాస -కాశీబుగ్గ లో వాన్స్ గో బ్యాక్ భారతదేశం అమ్మకానికి లేదు అంటూ నినాదిస్తూ సోమవారం కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే మోహన్ రావు జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ లు మాట్లాడుతూ స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో వ్యవసాయం పాడి మత్స్య రంగాలలో అసమాన ఒప్పందాలు వద్దని డిమాండ్ చేశారుజీడి పంటకు మద్దతు కల్పించాలని డిమాండ్ చేస్తూ పలాస సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు ఆధ్వర్యంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జీడిపంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన మాట అమలు చేయ్యాలని డిమాండ్ చేశారు 80 కిలోలు జీడిపప్పు రూ. 16 వేల రూపాయలు చొప్పున రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలన్నారు జిల్లాలు ఐటిడిఐ ఏర్పాటు చేయాలన్నారు



# నక్సలిజం నిర్మూలన దిశగా మా అడుగులు ఆగవు

మొదటిపేజీ తరువాయి

'నక్సలిజం నిర్మూలన దిశగా మా అడుగులు ఆగకుండా సాగుతున్నాయి. నక్సలిజం నిర్మూలనకు ప్రస్తుతం సాగుతున్న ఆపరేషన్‌లో భద్రతా దళాలు సోమవారం మరొక విశిష్ట విజయం సాధించాయి. ఝార్ఖండ్ బొకారో జిల్లాలోని లుగు హిల్స్‌లో ఎన్‌కౌంటర్‌లో కోటి రూపాయల రివార్డు ఉన్న అగ్రశ్రేణి నక్సల్ నేత, మరి ఇద్దరు ఘరానా నక్సలైట్లు సహా ఎనిమిది మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఆపరేషన్ కొనసాగుతోంది. మన భద్రత దళాలను శ్లాఘించాలి' అని అమిత్ షా 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు.

సిఆర్‌పిఎఫ్ 209 కోబ్రా సిబ్బంది రాష్ట్ర పోలీసులతో కలసి నిర్వహించిన ఆపరేషన్‌లో ఎనిమిది మంది నక్సల్స్ హతులైనట్లు, ఒక ఎకె సీరీస్ రైఫిల్‌ను, మూడు ఇన్సాస్ రైఫిల్స్‌ను, ఒక సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్ఎల్ఆర్)ను, ఎనిమిది దేశవాళీ తుపాకులను, ఒక పిస్తోలును స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

హతుల్లో తీవ్రవాద సంస్థ సెంట్రల్ కమిటీ సభ్యుడు ప్రయాగ్ మాంఝీ అలియాస్ వివేక్, స్పెషల్ ఏరియా కమిటీ సభ్యుడు అర్వింద్ యాదవ్ అలియాస్ అవినాశ్, జోనల్ కమిటీ సభ్యుడు సహెబ్రమ్ మాంఝీ అలియాస్ రాహుల్ మాంఝీ, మహేష్ మాంఝీ అలియాస్ మోటా, తాలు, రంజు మాంఝీ, గంగారామ్, మహేశ్ ఉన్నారు.

# 202 మీటర్లు పూర్తైన పోలవరం డయాఫ్రమ్ వాల్

మొదటిపేజీ తరువాయి

రెండు కట్టర్లు, రెండు గ్రాబర్లతో డయాఫ్రమ్ వాల్ పనులు శర వేగంగా జరుగుతున్నాయి అన్నారు. ఏప్రిల్ 30 కల్లా మూడవ కట్టర్ కూడా అందుబాటులోకి రానుందన్నారు. వర్షాకాలంలో సైతం పనులు జరిగేలా, ఎగువ కాపర్ డ్యామును, బలోపేతం చేయడానికి బట్రస్ డ్యాం, మే నెలకల్లా పూర్తి చేస్తామని చెప్పారు. చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా, ఈ ఏడాది డిసెంబర్ చివరినాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామన్నారు. డయాఫ్రం వాల్ పూర్తయ్యే వరకు వేచి చూడకుండా, సమాంతరంగా గ్యాప్-1 వద్ద, ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణాన్ని ఏప్రిల్ నెలలో మొదలుపెట్టామని మంత్రి తెలిపారు. గ్యాప్-2 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు ఈ ఏడాది నవంబర్-30 లోగా మొదలు పెట్టేలా, చంద్రబాబు ప్రణాళికలను అమలు చేస్తామని, వచ్చే 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేలా పనులు మరింత వేగవంతం చేస్తామన్నారు. చంద్రబాబు ఇటీవల జరిపిన రివ్యూలో 2027 లో గోదావరి పుష్కరాలు ఉన్నందున ఆ ఏడాది జూన్ కల్లా పూర్తయ్యేలా చూడాలని చెప్పారని, సాధ్యమైనంత వరకు అప్పట్లో గా పూర్తయ్యేందుకు పనులను వేగవంతం చేస్తామని లేనియెడల అనుకున్న లక్ష్యానికి కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. గత జగన్ ప్రభుత్వంలో లెఫ్ట్ కెనాల్ కు అర బస్తా సిమెంట్ గాని, రూపాయి పని నోచుకోలేదు అన్నారు. కుటమి ప్రభుత్వం 1200 కోట్లతో టెండర్లు పిలవడంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. గోదావరి వరద జలాలు లెఫ్ట్ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు, తరలి స్తామని, తద్వారా ఉత్తరాంధ్ర కు సాగు, తాగు అందుతుందన్నారు. ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు

## రాజ్ కసిరెడ్డిని అదుపులోకి తీసుకున్న ఏపీ సిట్ పోలీసులు



**-మద్యం స్కాం కేసులో అత్యంత కీలక నిందితుడి ఉన్న రాజ్ కసిరెడ్డి**

**-దుబాయ్ నుంచి హైదరాబాద్ వచ్చిన వైనం**

**-శంషాబాద్ ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్న సిట్ పోలీసులు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఏపీ లిక్కర్ స్కాం కేసులో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అత్యంత కీలక నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణకు సమయం పట్టేట్టు ఉండడంతో రేపు సిట్ విచారణకు హాజరవుతున్నానని రాజ్ కసిరెడ్డి స్వయంగా వెల్లడించిన కాసేపటికే, అతడిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం గమనార్హం. ఏపీ సిట్ పోలీసులు అతడిని హైదరాబాదులోని శంషాబాద్ ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. రాజ్ కసిరెడ్డి దుబాయ్ నుంచి హైదరాబాద్ రాగా, పోలీసులు పక్కా సమాచారంతో అతడిని పట్టుకున్నట్టు సమాచారం. ఏపీ పోలీసులు రాజ్ కసిరెడ్డిని కాసేపట్లో విజయవాడ తీసుకురానున్నారు.

## ఏఐతో భారీ నిరుద్యోగం తప్పదు: గేట్స్, ఒబామా

కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మానవ జీవితంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్న తరుణంలో, దాని వల్ల ఉద్యోగ భద్రతకు ఏర్పడబోయే ముప్పుపై ప్రపంచ దిగ్గజాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఏఐ ప్రభావంపై తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే సంవత్సరాల్లో ఏఐ లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేస్తుందని, ఇది గత వందేళ్లలో ప్రపంచం చూడని అతిపెద్ద మార్పు కానుందని వారు స్పష్టం చేశారు.బిల్ గేట్స్ మాట్లాడుతూ, ప్రస్తుతం అరుదుగా లభించే మేధస్సు (ఉదాహరణకు గొప్ప వైద్యులు, ఉపాధ్యాయుల నైపుణ్యం) ఏఐ సహాయంతో రాబోయే దశాబ్ద కాలంలో ఉచితంగా, సర్వసాధారణంగా అందుబాటులోకి వస్తుందన్నారు. "ఇది వైద్య సలహాలు, ట్యూటరింగ్ వంటి అనేక సమస్యలను పరిష్కరిస్తుంది. అయితే, ఇది ఉద్యోగాల స్వరూపాన్ని, పని విధానాలను పూర్తిగా మార్చివేస్తుంది. వారానికి రెండు, మూడు రోజులు పనిచేస్తే సరిపోతుందేమో" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఏఐ ఆవిష్కరణలను ముందుకు తీసుకెళుతుందని అంగీకరిస్తూనే, దానివల్ల కలిగే మార్పులు కొంత భయానకంగా ఉన్నాయని గేట్స్ వ్యాఖ్యానించారు.మరోవైపు, బరాక్ ఒబామా మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత గతంలోని అన్ని టెక్నాలజీ మార్పుల కంటే వేగంగా, మరింత ప్రభావవంతంగా ఉండబోతోందని హెచ్చరించారు. "ఇది కేవలం తయారీ రంగంలోని ఆటోమేషన్ లాంటిది కాదు. ఉన్నత స్థాయి మేధోపరమైన పనులను కూడా ఏఐ చేయగలదు. ఇప్పటికే చాలా మంది సాఫ్ట్‌వేర్ డెవలపర్ల కంటే మెరుగ్గా ఏఐ కోడింగ్ చేయగలుగుతోంది. సిలికాన్ వ్యాలీలో మంచి జీతాలతో ఉన్న ఉద్యోగాలు కూడా ప్రమాదంలో పడతాయి" అని ఒబామా వివరించారు. అత్యున్నత నైపుణ్యం గల నిపుణులు ఏఐని తమ పనిని మెరుగుపరుచుకోవడానికి ఉపయోగిస్తారని, కానీ సాధారణ స్థాయి ఉద్యోగాలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఒబామా అన్నారు. "కేవలం కార్మికులు, ఫ్యాక్టరీ ఉద్యోగులే కాదు, ఇప్పుడు అందరూ 'ఉద్యోగం ఎలా సంపాదించాలి? కుటుంబాన్ని పోషించుకోవడానికి ఆదాయం ఎలా పొందాలి?' అని ఆలోచించాల్సిన పరిస్థితి వస్తుంది. మనం ఎంతో ఉత్పత్తి చేస్తున్నప్పుడు, దాన్ని ఎలా పంపిణీ చేయాలి? జీవితంలో మన పరమార్థం ఏమిటి? అనే ప్రశ్నలను మనమందరం ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని ఒబామా నొక్కిచెప్పారు.

## హైకోర్టు ఆదేశాల ధిక్కరణ..హైదరాబాద్ అధికారిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

**-హైదరాబాద్ మురికివాడల కూల్చివేతపై హైకోర్టు స్టే ఉల్లంఘన**

**-అధికారిపై జస్టిస్ గవాయ్ ఘాటు వ్యాఖ్యలు**

**-కోర్టు ధిక్కరణ కేసులో జైలులో ఉన్న అధికారికి ఉపశమనం ఇచ్చేందుకు నిరాకరణ**

**- హోదా మారినా వైఖరి మారలేదని సుప్రీం అసహనం**

న్యూఢిల్లీ:హైకోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ధిక్కరించిన హైదరాబాద్‌కు చెందిన ఓ అధికారిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. హైదరాబాద్‌లోని మురికివాడలను కూల్చివేయవద్దని 2013లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సదరు అధికారి ఉల్లంఘించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. ఈ ఘటనకు సంబంధించి కోర్టు ధిక్కరణ కేసులో జైలులో ఉన్న సదరు అధికారి, తనకు ఉపశమనం కల్పించాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.మంగళవారం ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా జస్టిస్ గవాయ్ తీవ్ర స్వరంతో స్పందించారు. "కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడానికి ఏకంగా 80 మంది పోలీసులను తీసుకువెళతారా? మీరు ఉద్దేశపూర్వకంగానే కోర్టు ఆదేశాలను ధిక్కరించారా?" అని అధికారిని ఉద్దేశించి ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులు అమల్లో ఉండగా మురికివాడలను ఎలా కూల్చివేశారని నిలదీసింది."హైకోర్టు గౌరవాన్ని ఎవరైనా కించపరిస్తే... అలాంటి వారిని తక్షణమే అరెస్టు చేస్తాం. ఆయన హైకోర్టు కంటే గొప్పవారని భావిస్తున్నారా? చట్టాన్ని గౌరవించని వారికి ఎలాంటి రాయితీ ఉండదు" అని జస్టిస్ గవాయ్ హెచ్చరించారు.



అధికారి తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, కుటుంబ బాధ్యతలు ఉన్నాయని, 48 గంటలకు మించి జైలులో ఉంటే ఉద్యోగం కోల్పోతారని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం మరింత ఘాటుగా స్పందించింది. "మరి ఆయన కూల్చివేసిన ఇళ్లలోని పిల్లల గురించి ఆలోచించారా? ఆ పిల్లల సంగతేంటి? 2013 నాటి హైకోర్టు ఆదేశాలను ధిక్కరించేంత ధైర్యం ఆయనకు ఎక్కడిది?" అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు.ప్రస్తుతం సదరు అధికారి రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్ డైరెక్టర్‌గా ఉన్నారని న్యాయవాది ప్రస్తావించగా, "అంటే ఇప్పుడు వీఐపీలకు స్వాగతం పలకడం, మురికివాడలను కూల్చివేసి రోడ్లు క్లియర్ చేయడం ఆయన పనా? ఆయన జైలులోనే ఉండి ప్రభుత్వ ఆతిథ్యం స్వీకరించాలి. లేదంటే ఆయన కూల్చివేసిన ఇళ్ల యజమానులకు భారీగా నష్టపరిహారం చెల్లించాలని మేం ఆదేశించగలం, లేదా ఆయన్ను మళ్లీ తహసీల్దార్‌గా డిమోట్ చేయగలం" అని జస్టిస్ గవాయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.అయితే, ఈ ఘాటు వ్యాఖ్యల అనంతరం, అధికారి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తున్నట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది.

3 మంగళవారం ఏప్రిల్ 22, 2025
Tuesday, April 22, 2025
ప్రజాభూమి
ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా

# జనసేన పార్టీని దూరంగా పెట్టిన ఎమ్మెల్యే వరుపుల....

**ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి పూర్తిగా నెరవేర్చని ఎమ్మెల్యే....**

**తెలుగుదేశం పార్టీలోనే ఎమ్మెల్యేకు అసమ్మతి సెగ......**

**ఎన్నికలలో తమను ఎంతగానో గౌరవించి తన చుట్టూ.....నియోజకవర్గం చుట్టూ తిప్పించుకొని ఉపయోగించుకుని కరేపాకుల వదిలేసిన ఎమ్మెల్యే....**

**పది నెలలు తిరగ ముందే ఆస్తుల సమకూర్చుకున్న నాయకులు....**

**కాంట్రాక్టర్ల వద్ద కుదరని ఒప్పందాలు...**

**అందుకే అభివృద్ధి కార్యక్రమాల్లో ఆలస్యంగా జరుగుతున్నాయి**

**నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే......**

ఇది ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ పరిస్థితి.....

ప్రజా భూమి ఉభయగోదావరి జిల్లాల ఇంచార్జ్..

ఆంధ్రప్రదేశ్ లోనే కాకినాడ జిల్లా ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గం ఒక ప్రత్యేకత కలిగి ఉన్న నియోజకవర్గం. ఈ నియోజకవర్గంలో ఖనిజ సంపద జాతీయ రహదారి ముఖ్య భూమికను పోషిస్తుంది. ఈ నియోజకవర్గంలో పోటీ చేసి ఎన్నికైన ఎమ్మెల్యేలు ఏ ఒక్కరు కూడా ఏ అవకాశాన్ని వదులుకోరు. ఈ నియోజకవర్గంలో నాలుగు మండలాలు నాలుగు విధాలుగా అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు ఉపాధి అవకాశాలు తోపాటు ప్రజాప్రతినిధులకు గిఫ్ట్ రూపంలోనూ అధికారులకు కవర్ల రూపంలోనూ ప్రజలకు కష్టార్జితం రూపంలోనూ ఏదో విధంగా ఆదాయ వనరులు సమకూర్చే నియోజకవర్గం.

రౌతులపూడి మండలనికి వస్తే ఈ ప్రాంతంలో నల్ల దగ్గర క్వారీలు క్రషర్లు అత్యధిక సంఖ్యలో ఉన్నాయి అదేవిధంగా రొయ్యల చెరువులు ఇతర ఆదాయ వనరులు పుష్కలంగా ఉన్నాయి. అలాగే శంఖవరం మండలాన్ని పరిశీలిస్తే ఈ మండలంలో పుష్కలంగా లేటరైట్ ఐరన్ ఊరు అన్నవరం దేవస్థానం వన్డే ఆదాయ వనరులున్న పెద్ద ప్రసిద్ధి చెందింది. ఇంకా ప్రత్తిపాడు మండలాన్ని పరిశీలిస్తే ఈ మండలంలో ఆంధ్రప్రదేశ్లోని ఎక్కడా లేని విధంగా సిమెంటుకు ఉపయోగించే లెటర్ ఐరన్ ఓరు చేపల చెరువులు అదేవిధంగా ఇతర ఆదాయ వనరులు మెండుగా ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే పుష్కర ఎత్తిపోతల కాలవలో తీసిన మట్టి అదేవిధంగా గోదావరి లెఫ్ట్ కెనాల్ లో తీసిన మట్టి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పుష్కలంగా ఉన్నాయి. ఇక ఆఖరిది ఏలేశ్వరం మండలం ఈ మండలంలో పుష్కలంగా నల్ల కంకర క్వారీలు పుష్కర గోదావరి ఎడమ కాలువ లలో తీసిన మట్టి వనరులు అంతేగాక పారిశ్రామికంగా ఆదాయం అందించే సి పి ఎఫ్ సి ఫుడ్ కంపెనీ, అవంతి రొయ్యల ఫ్యాక్టరీ జీడిపిక్కలు ఫ్యాక్టరీలు అంతేకాక నల్ల కంకర కషర్లు అంతేకాక ఇటుక బట్టీలు తయారీ కేంద్రాలు మెండుగా ఉన్నాయి. ఈ నియోజకవర్గాన్ని పాలించే శాసనసభ్యులకు ప్రజా సేవ చేయాలంటే పుష్కలవైన పనులు ఎన్నో ఉన్నాయి. ప్రజాసేవదిగా భావించే మహానుభావులు ఈ నియోజకవర్గాన్ని పరిపాలించే వారిలో నిస్వార్ధపరులు బహు తక్కువేని చెప్పవచ్చు. 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వతంత్రం వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలోని ఉన్న ఒక సామాజిక వర్గానికి అన్ని పార్టీలు పార్టీ టిక్కెట్లు ఇస్తూ వచ్చాయి అదే నేపథ్యంలో ఈ నియోజకవర్గంలో ఉన్న వరుపుల, ముద్రగడ పర్వత పంతం అనే ఈ ఇంటి పేర్లు గల కుటుంబాలనే ఆయా పార్టీల నాయకులు టిక్కెట్లు ఇచ్చి వారిని అందలాన్ని నెక్కిస్తూ వచ్చారు. ఇప్పటికీ కూడా అదే సాంప్రదాయాన్ని కొనసాగించడమే కాక కొత్త సామాజిక వర్గానికి గాని కొత్త ఇంటి పేర్లు గలవారు గాని ఏ పార్టీ టిక్కెట్ ఇచ్చేందుకు ఆలోచన చేయటం లేదు చేయటం కూడా లేదు. ఈ నియోజకవర్గంలో బీసీలు అనగా తూర్పుకాపు యాదవులు తెల్లగా కాపు ఇతర కులాల వారు కూడా జీవిస్తున్నారు వీరితోపాటు గిరిజనులు కూడా జీవిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి మిగతా సామాజిక వర్గాలకు ఏ ఒక్కరికి కూడా ఏ ప్రధాన పార్టీ జాతీయ పార్టీ గాని ప్రాంతీయ పార్టీ గాని ఎమ్మెల్యే గిరి చేసిన దాఖలు లేకపోవడం విచారకరం. ఎన్నికలు వస్తున్నాయి అంటే ఆ పై మూడు నాలుగు ఇంటిపేర్లు వారికి సంబంధించిన వ్యక్తులకు గాని లేక వారు ప్రతిపాదించిన వారికి గాని టిడిపి కాంగ్రెస్ బిజెపి జనతా పార్టీ సిపిఎం సిపిఐ జనసేన లిబరేషన్ పార్టీలు కూడా ఆ ఒక్క సామాజిక వర్గం వైపే మొగ్గు చూపడంలో అంతర్యేమిటో అర్థం కాని పరిస్థితి.

ఇది ఇలా ఉండగా ఈ నియోజకవర్గానికి గత రెండు టర్మ్ లు కూడా అనగా వైసిపి హవాలోని పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్ ఈ హవా అనగా కూటమి బిజెపి జనసేన టిడిపి కూడా ఆయా సామాజిక వర్గాలను మినహాయించి దూరము నుండి వస్తున్న ఆ ఇంటి పేర్ల గల వారైనా వరుపుల వారినే పట్టం కట్టించింది. ఈ నేపథ్యంలో అప్పటి డిసిసిబి చైర్మన్ గా పేరుగాంచిన వరుపుల రాజా హఠాత్ మరణంతో అతని భార్య సత్య ప్రభకు టిడిపి సీట్లు ఇచ్చి నెగ్గించుకుంది. అయితే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుని అప్పటి ముఖ్యమంత్రి ఆదేశాలపై పోలీసులు అరెస్టు చేసి రాజమండ్రి సెంటర్ జైల్లో ఉంచగా ఆ సమయాన్ని అందిపుచ్చుకున్న సత్యప్రభ అధినాయకత్వంలో పేరు సంపాదించుకోవడమే కాకుండా జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తుని మాజీ ఎమ్మెల్యే మాజీ స్పీకర్ ఆయన యనమల రామకృష్ణుడు నాయకులు అండతో ప్రత్తిపాడు నియోజకవర్గం సీటు సంపాదించుకోగలిగారు. అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించారు.

ఈ విషయాన్ని పక్కన పెడితే విజయం సాధించిన అనంతరం ఆ విజయానికి కారణభూతులైన తనకు ఎన్నికల్లో అండగా నిలిచిన కొండంత బలం ఇచ్చిన వ్యక్తులను కార్యకర్తలను నాయకులను ఆమె విస్మరించి వాడిని పక్కన పెట్టడమే గాక వారు చేసిన సహాయానికి కనీసం కృతజ్ఞత కూడా లేకుండా వ్యవహరిస్తున్నారని సర్వత్ర విమర్శలను ఎదుర్కొంటున్నారు. ఈ నియోజకవర్గంలో పాలించిన నాయకులంతా చెప్పుడు గుర్తు మాటలు వినడమే తప్ప నిజమేంటో అబద్ధం అంటూ నిజమేనా కార్యకర్త ఎవరు నిజమైన నాయకుడు ఎవరు గోతులు తీసే వారు ఎవరు వారి కుటుంబాలకు చేసిన సేవ చేసిన





వారెవరు వారి కుటుంబానికి హాని చేసింది ఎవరు రెండు సంవత్సరాలు పాటు నరకయాతన ఎవరి వల్ల అనుభవించాము అసలు తన భర్త మరణానికి కారణం ఎవరు అనే విషయాలను ఎమ్మెల్యే సత్య ప్రభ విమర్శ ఆత్మ విమర్శ ఇప్పటికీ చేసుకోలేకపోతున్నారనే విమర్శలను ఎదుర్కొంటున్నారు.

ఇవన్నీ పక్కనపెట్టి అసలు తాను ఎమ్మెల్యేగా ప్రజలకు ఏ న్యాయం చేయడానికి ఆ పట్టాన్ని అందుకున్నారు ఆమె ఆత్మ విమర్శకి ప్రజలు వదిలేస్తున్నారు. ఈ కోణంలో పరిశీలిస్తే ప్రత్తిపాడు నియోజకవర్గంలో అనేక సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఇక తమ బతుకులు ఇంతేనా ఎప్పటికీ మారవా ఈ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందుకునేందుకు ఈ నాయకుల పరిస్థితి అని అప్పుడే నియోజకవర్గ ప్రజలు అంచనాలు వేస్తున్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకో అన్న చందాన ప్రతి నాయకుడు ప్రవర్తన చూస్తుంటే అలా అనిపిస్తుందని విచారకర వదనం దిక్కుతిన్నులు చూస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లో జరిగిన ఎన్నికల సభలో ఈ నియోజకవర్గాన్ని తాను స్వయంగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని యువతకు ఉపాధి అవకాశాలను పెంచుతానని ఈ నియోజకవర్గంలో ఉన్న గిరిజన సామాజిక వర్గానికి అన్ని విధాల అండగా ఉంటూ వారి బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని వారికి కుల ధ్రువీకరణ పత్రాలను అతి త్వరగా అందేందుకు కృషి చేస్తానని ఇచ్చిన హామీలను ఏమి చేశారో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పోలవరం సంబంధించిన మట్టి నమ్ముకుంటున్న నేరస్తులకు అండగా నిలుస్తున్న నియోజకవర్గం పుష్కర ఎత్తిపోతల పథకానికి సంబంధించి కాలువలకు ఇరు ప్రక్కల ఉన్న మట్టిని కార్యకర్తలు నాయకులు గాని పైరావీలు చేసుకుని సొమ్ము చేసుకుంటున్నా వారిపై అమ్మగారు ఏమంటారు చెప్పాలి. నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో నెలకొని ఉన్న ఖనిజ సంపదను వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ విధంగా దోచుకుంటున్నారు అదేవిధంగా ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా కొనసాగడం విడ్డూరంగా ఉంది. అధినాయకులు ఇచ్చిన మాటలు దానికి ఎమ్మెల్యే పలికిన మాటలు నీటి మూటలు అయ్యాయా అని నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే సత్య ప్రభను నిలదీసేందుకు సిద్ధమవుతున్నారు. ట్రాక్టర్ తో సొంత ఇల్లు నిర్మించుకోవడానికి రెండు టన్నుల నల్ల కంకరని తీసుకువెళ్ల లేని స్థితిలో నియోజకవర్గ ప్రజలు ఉన్నారు. అంతే కాదండి కనీసం రైతు పొలంలో నుంచి గాని రెవెన్యూ ల్యాండ్ నుంచి గాని ట్రాక్టర్ మట్టి తీసుకుని వెళ్తే 330 రూపాయలు పన్ను చెల్లించాలండి. అసలు కనీసంపదకు ఎందుకు ప్రభుత్వం లీజులు ఇవ్వట్లేదు అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం కూడా ఇదే రీతిలో ప్రభుత్వం ఉన్నత అధికారులకు ఉండవలసిన అధికారాలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టి జేబుతో పాటు సొంత ఖజానాలను కూడా నింపుకుంది. మేమేమి తక్కువ కాదు మేము కూడా వారి కంటే ఎక్కువ అన్న చందాన నియోజకవర్గ యావత్తు ప్రైవేటు వ్యక్తులు చేతిలో సిస్తూ వసూలు చేసే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగించడం నేరం కాదని ఈ ప్రాంత ప్రజలు ఆక్షేపిస్తున్నారు. ఏలేశ్వరం మండలం రమణయ్యపేట



నుండి జెడ్డింగ్ అన్నవరం అక్కడ నుండి అడ్డతీగల మండలం తిమ్మాపురం వరకు అదేవిధంగా జే అన్నవరం నుండి జడ్డంగి వరకు రహదారులను పరిశీలిస్తే ఈ నాయకులు ఎన్నికలలో ఎన్ని మాటలు చెప్పారు డబ్బాలు కొట్టారు అర్థం అవుతుంది. రాజు తలుచుకుంటే దెబ్బల కురవ అన్న చందాన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదవి చేపట్టిన నెల రోజులలోనే రాష్ట్రంలో ఉన్న అన్ని ఆర్ అండ్ బి రహదారుల గోతులను పూడ్చేందుకు అలాగే కొత్త రోడ్లను వేసేందుకు నిధులు కేటాయించిన ఆయా ప్రాంతాలలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉంది. రహదారి సౌకర్యం ఏర్పాటు చేస్తే ఆయా ప్రాంతాలకు అనుకునే ఉన్న గ్రామాలలో వ్యాపార అభివృద్ధి ఆదాయ వ్యయాలు విశేషంగా జరుగుతాయి. అంత మాత్రమే కాదు ప్రత్తిపాడు నియోజకవర్గం చుట్టుపక్కల ఉన్న గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయని తలంపు ఈ ఎమ్మెల్యే సత్య ప్రభ కు ఎందుకు కలగటం లేదని ఆమె ఆ రహదారుల నిర్మాణంలో పర్సంటేజ్ ఎక్కువగా డిమాండ్ చేస్తున్నారని వదంతులు చక్కర్లు కొడుతున్నాయి దీనిలో పుణ్యం ఎంతో పాపం ఎంతో ఆమెకు ఆ దేవుడికి తెలుసని కొందరు అంటున్నారు ఏది ఏమైనా నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తేనే వచ్చే ఎన్నికలలో తిరిగి విజయం సాధించాలనే ఆలోచన ఆమెలో కలగాలి గాని చెప్పుడు కొట్టిన వారి మాటలు విని ఆమె భవిష్యత్తు ఎక్కిన చెట్టుకొమ్మనే నరుకున్న విధంగా ఉందనే విమర్శకు తావివ్వకుండా సొంత ఆలోచనలతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని తన బంధువులు తన రక్తసంబంధులతో ఆలోచనలు చేసి తన భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని నియోజకవర్గ ప్రజల అభిప్రాయపడుతున్నారు. పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగితే లోకం చూడదనే చందన వ్యవహరించకూడదని ఆమెకు పలువురు హితవు పలుకుతున్నారు. నేటి ప్రపంచంలో ప్రతి విషయం ఆవులు కాచుకునే వారితో సహా ప్రతి ఒక్కరి అరచేతిలో ఉన్న వైకుంఠం అనే సెల్ అనే మాధ్యమాలు ఎప్పటికప్పుడు వారి వారి బంధువులకు స్నేహితులకు నియోజకవర్గ ప్రజలకు అందుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా నియోజకవర్గానికి మొదటి మహిళ అయినా ఎమ్మెల్యే సత్య ప్రభ ఆలోచన చేసుకుని ఇప్పుడు వరకు నియోజకవర్గానికి ఒకరు వంతున ఏర్పాటు చేసుకున్న నాయకుల మాటలు విని చెడిపోవద్దని పార్టీ ప్రతిష్టకు దెబ్బతీయవొద్దని తన భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని నియోజకవర్గ ప్రజల అభిప్రాయపడుతున్నారు.



# గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకుడు సాయిరామ్ మృతి

## ఎమ్మెల్యే బండారు ఘన నివాళులు





ప్రజాభూమి ఆలమూరు

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘ నాయకుడు నిమ్మకాయల సాయిరామ్(56) సోమవారం ఉదయం రాజమహేంద్రవరం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ప్రస్తుతం ఆయన రావులపాలెం మండలం గోపాలపురం గ్రామపంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శిగా పనిచేస్తున్నారు. 1991లో ఆలమూరు పంచాయతీ రికార్డ్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేపట్టిన ఈయన బిల్లు కలెక్టరుగా, జూనియర్ అసిస్టెంట్ గా, కార్యదర్శిగా ఎదుగుతూ గ్రేడ్-1 కార్యదర్శి స్థాయికి చేరుకున్నారు. పెదపళ్ల గ్రామానికి చెందిన సాయిరామ్ ఆలమూరు,చొప్పెల్ల,ఊబలంక,వెదిరేశ్వరం, గోపాలపురం, రావులపాడు తదితర గ్రామపంచాయతీలలో పనిచేస్తూ అందరి మన్నలను అందుకున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉంటూ ఎందరో ఉద్యోగులకు అండదండగా ఉన్నారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సోదరుడు బ్రహ్మాజీ కపిలేశ్వరం మండలం తాతపూడి కార్యదర్శిగా పనిచేస్తున్నారు. అలాగే సాయిరామ్ తండ్రి పట్టాభిరామయ్య పంచాయతీ ఉద్యోగ సంఘ నాయకులుగా విశేష సేవలు అందించారు. సంగిత వెంకటరెడ్డి మంత్రిగా పనిచేసినప్పుడు ఆయన వద్ద స్థానిక పీఎస్ గా పట్టాభిరామయ్య ఉంటూ గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిస్కారానికి విశేష కృషి చేసేవారు.

ఎమ్మెల్యే బండారు ఘన నివాళులు అర్పించారు. ఆలమూరులో సాయిరామ్ ఇంటి వద్ద ఆయన భౌతికకాయాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుండే సాయిరామ్ మృతి బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా తాను ముందు ఉంటానని ఎమ్మెల్యే బండారు హామీ ఇచ్చారు. అలాగే సాయిరామ్ మృతదేహాన్ని ఇన్చార్జ్ డి ఎల్ పి ఓ ఏ.రాజు, రావులపాలెం ఎంపీడీవో ఇ.మహేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సాయిరామ్ మరణ వార్త తెలియగానే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి వేలాదిగా పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు,బంధుమిత్రులు తరలి వచ్చారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ విలపించారు. ఆలమూరు మండలంలోనే గాక కొత్తపేట నియోజకవర్గంలో సాయిరామ్ మృతి వార్త అందరినీ కలించివేసింది. నియోజకవర్గ కూటమి నాయకులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ కాదిది- దగా, కోతల డీఎస్సీ- డీఎస్సీ అభ్యర్థులపై కూటమి ప్రభుత్వం కక్ష

**- 27,333 పోస్టులు ఖాళీలుంటే కేవలం 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడమేంటి?**

**- వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ విమర్శ**




ప్రజాభూమి, అనంతపురము

కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరిట విడుదల చేసిన డీఎస్సీ.. దగా, కోతల డీఎస్సీ అని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. సోమవారం స్థానిక నగరంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మొదటి సంతకం వాయిదా వేస్తూ.. 11 నెలల తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆరోపించారు. టీచర్ పోస్టుల నియామక ప్రక్రియపై నిర్దిష్ట ప్రణాళిక లేకుండా లక్షలాది మంది అభ్యర్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు కూటమి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ఆవేదన చెందారు. ఎస్జీటీ పోస్టుల విషయంలో నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ఎప్పటి నుంచో డిఎస్సీ కోసం ఎదురు చూస్తున్న వారు రూ.లక్షలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటున్నారని, తీరా నోటిఫికేషన్ వచ్చాక చూస్తే ఎస్జిటి పోస్టులు నామ మాత్రంగా ఉన్నాయని పేరొన్నారు. పోస్టుల సంఖ్య పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాకు ఎస్ ఏ 202, ఎస్జిటి పోస్టులు 811 పోస్టులు ఏంటని, నామమాత్రంగా వివిధ కేటగిరీ పోస్టులు కేటాయించారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో ప్రకటించిన డీఎస్సీలోనే ఉమ్మడి జిల్లాకు 183 ఎస్జీటీ పోస్టులను చూపించారన్నారు. ఇప్పుడు అదనంగా 19 పోస్టులు మాత్రమే కలిపారన్నారు. దీనిపై అప్పట్లో విమర్శలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తను అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ పేరుతో వేలాది పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన విషయం మరచి.. అధికారంలోకి రాగానే ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్ రద్దుచేసి.. మెగా డీఎస్సీ ఫైల్ పై సంతకం చేసి.. ఉపాధ్యాయ అభ్యర్థులలో ఆశలు గుప్పించి అధికారం చేపట్టాక 16,347 డిఎస్సి పోస్టుల భర్తీ ఫైలుపై తొలి సంతకం చేసిన 11 నెలలు గడిచిన తర్వాత వాటికి మోక్షం కల్పించారని, అయినా పోస్టుల సంఖ్య పెంచకుండా నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేసారని తీవ్రంగా విరుచుకు పడ్డారు. అప్పటి వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో 1998 డీఎస్సీ కి సంబంధించి 4059 పోస్టులు 2008 డీఎస్సీ కి సంబంధించి 2193 పోస్టులు 2018 డీఎస్సీ కి సంబంధించి 6954 పోస్టులు 2019 స్పెషల్ డిఎస్సి కి సంబంధించి 602 పోస్టులు కేబి జీబి రెగ్యులర్ పోస్టులు 1200 పూర్తి చేసి 2024 సంబంధించి డీఎస్సీ 6100 పోస్టులకి నోటిఫికేషన్ ఇచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిదేనని గుర్తు చేసారు. "గతేడాది జూన్ 14న కూటమి ప్రభుత్వం తొలి క్యాబినెట్ సమావేశంలో మెగా డీఎస్సీ కింద 16,347 పోస్టుల భర్తీ ఫైలుపై సంతకం చేశారు. వెంటనే నోటిఫికేషన్ జారీ చేస్తాం అని.. వెంటనే పరీక్ష నిర్వహించి నియామకాలు పూర్తి చేస్తామని కూడా ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థులను నమ్మించిందనీ" విమర్శించారు. కాగా, "అంతకుముందు వైఎస్ జగన్ ప్రభుత్వం నిర్వహించిన టెట్ పరీక్షకు సంబంధించిన ఫలితాలు కూడా అదే జూన్ లో వెలువడిన విషయం తెలిసినదే.. ఈ తరుణంలో మళ్లీ టెట్ నిర్వహించాలని కూటమి ప్రభుత్వం సాకులు చెప్పడం పెద్ద మోసం" అని చంద్రశేఖర్ యాదవ్ మండిపడ్డారు. " ఆ తరువాత కూటమి ప్రభుత్వం నవంబర్ 4వ తేదీన ఫలితాలు విడుదల చేసిన సందర్భంగా నవంబర్ 6 మెగా డీఎస్సీ నోటిఫికేషన్ అన్నారని, నవంబర్ 5వ తేదీన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలపై ఓ వ్యక్తితో కోర్టో పిటిషన్ వేయించారని, కోర్టులో కేసు పెండింగ్లో ఉన్నందున వర్గీకరణ బిల్లు ఆమోదం తర్వాతే డీఎస్సీ అంటూ ప్రభుత్వం మళ్ళీ మాట మార్చిందని, ఈ నేపథ్యంలో ఇప్పుడు చంద్రబాబు పుట్టినరోజు కానుకంటూ నోటిఫికేషన్ ఇచ్చారని ఆయన విమర్శించారు. ఇక ఎస్సీ వర్గీకరణ ఆర్డినేన్సో సందేహాలను నివృత్తి చేయకపోవడం వల్ల దాని ప్రభావం డీఎస్సీ మీద పడుతుందన్నారు. గ్రామంలో ఏర్పడే ఖాళీల సంగతి ఏంటని నిలదీశారు. విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ సుల్తాన్ అద్దాం, నగర అధ్యక్షుడు కైలాష్ మాట్లాడుతూ, నిరుద్యోగులను మోసం చేస్తే ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐటీ విభాగం నగర అధ్యక్షులు మల్లెల పవన్, మంజునాథ్ రెడ్డి, జగదీష్, జశ్వంత్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, వేణు, సమీర్, రవితేజ, ఉదయ్, జీవన్, బాషా, రాహుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ల్యాబ్ టాప్‌లను అందజేసిన కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి సంక్షేమమే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న సహారాన్ని జీవితంలో ఉన్నత శికరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆరుగురు దివ్యాంగ విద్యార్థులకు కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ల్యాబ్ టాప్‌లు, వినికిడి యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. దివ్యాంగ విద్యార్థులు అవసరమైన ఉపకరాణాలను అందించి విద్యారంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరేలా చర్యలు



తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఆరుగురు డిగ్రీ విద్యార్థులకు ఒక్కొక్కరికి 35 వేల రూపాయల విలువగల ఆరు ల్యాప్ టాప్‌లను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. వీరితో పాటు వినికిడిలోపంగల విద్యార్థికి 3,500 రూపాయల విలువగల వినికిడి యంత్రాని అందజేయడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతుల జీవితాలలో వెలుగులు నింపేందుకు కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ తెలిపారు. ల్యాప్ టాప్ పంపిణీ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి. కామరాజు, డిఆర్‌డిఏ పిడి ఏఎన్‌వి నాంచారరావు, వివిధ శాఖల అధికారులు, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వెంట్లు ప్రభుత్వ పరిపాలనకు వెన్నెముక

ప్రజా భూమి భీమవరం




దేశంలో పరిపాలనా యంత్రాంగం సజావుగా పని చేసేలా చూడడానికి వివిధ విభాగాల్లో అవిశ్రాంతంగా పని చేస్తున్న సివిల్ సర్వెంట్ల సేవలకు గుర్తుగా భారతదేశం జాతీయ పౌర సేవల దినోత్సవం నిర్వహిస్తుందని భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పులఖండం కోటేశ్వరరావు అన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సోమవారం జాతీయ పౌర సేవల దినోత్సవాన్ని నిర్వహించారు. యూత్ హాస్టల్స్ స్టేట్ సెక్రటరీ డా మాట్లపూడి సత్యనారాయణ, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ సివిల్ సర్వెంట్లు ప్రభుత్వ పరిపాలనకు వెన్నెముకగా ఉంటారని, ప్రభుత్వ విధానాల అమలును చేయడం కార్యక్రమాలు సజావుగా సాగేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించడం సహా ప్రజలకు ప్రయోజనాలు అందేలా చూడటం కూడా వీరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో యూత్ హాస్టల్స్ నందమూరి రాజేష్, పద్మనాభుని కృష్ణ మోహన్, డి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ శిబిరం బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజా భూమి భీమవరం



ఈనెల 29 నుంచి మే 30వ తేదీ వరకు భీమవరంలో నాలుగు ప్రాంతాల్లో బాల బాలికలకు ఉచిత వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి తెలిపారు. నరసయ్య అగ్రహారంలో శిక్షణ తరగతుల బ్రోచర్ ను ఆవిష్కరించారు. వేసవిలో పిల్లలు ఎండ లో తిరగకుండా సెల్ ఫోన్స్ లకు బానిసలు కాకుండా ఇటువంటి ఉచిత తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంతోషి మాత కోచింగ్ సెంటర్ నిర్వాహకులు నాచు శ్రీవల్లి మాట్లాడుతూ నెలరోజులపాటు మహిళలకు కుట్టు మిషన్, మిషన్ ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, సంగీతం, వేదిక్, అబాకస్, కరాటే తదితర వాటిపై ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నాచు వారి సెంటర్, బ్యాంక్ కాలనీ, నరసయ్య అగ్రహారం, హౌసింగ్ బోర్డు కాలనీలో ఉచిత శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. మరెన్ని వివరాల కోసం 96769 72227 కు సంప్రదించాలని అన్నారు. అడబాల స్వర్ణ, నులి హారిక, సుంకర సుబ్బలక్ష్మి, వేముల ఫణి తదితరులు పాల్గొన్నారు.

# భూమిని రక్షించేందుకు మొక్కలు నాటాలి

ప్రజాభూమి భీమవరం



పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తగ్గించి భూమిని కాపాడేందుకు చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఉన్నత భారత్ అభియాన్ కాళ్ళకూరు కోఆర్డినేటర్ డాక్టర్ జి సూరిబాబు పేర్కొన్నారు. ధరిత్రి దినోత్సవం ప్రాధాన్యతను వివరిస్తూ భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉన్నత భారత్ అభియాన్ విభాగం ఆధ్వర్యంలో కాళ్ళకూరు పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు జాతీయ ధరిత్రి దినోత్సవం ప్రాధాన్యతను వివరించేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూబీఏ కోఆర్డినేటర్ డాక్టర్ జి సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఖాళీగా ఉన్న ప్రతి చోటా మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. విద్యార్థి దశ నుండి విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ బాధ్యత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 22వ తేదీన జరిగే ధరిత్రి దినోత్సవం కార్యక్రమంలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రామకృష్ణ మాట్లాడుతూ భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల స్టాఫ్ పలు సందర్భాల్లో తమ పాఠశాల ప్రాంగణంలో ఔషధ మొక్కలు, పండ్ల మొక్కలు నాటారని వాటి ఫలితాలు ఇప్పుడు అందుతున్నాయని ఆయన వివరించారు. విద్యార్థులు శారీరక పటిష్టత కోసం డాక్టర్ నీలాద్రి రాజు ప్రత్యేకంగా జిమ్ కూడా ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రాంగణము లొ విద్యార్థులు చే మొక్కలు నాటించారు. అనంతరం ఖాళీ ప్రదేశాల్లో వేసేందుకు విత్తనాలు కూడా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ జి మెహర్ గణేష్, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి భాష తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కుటుంబాలకు ఆర్థిక భరోసా

ప్రజా భూమి భీమవరం



భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ దగ్గర ఇటీవల చెట్టు కూలిన ప్రమాదంలో మరణించిన టిడిపి కార్యకర్త గొల్ల కృష్ణంరాజు కుటుంబానికి టిడిపి రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి 5 లక్షల రూపాయలను అందించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి పైగా సభ్యత్వం కలిగిన టిడిపి కార్యకర్తలు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయలను అందించి వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు మాట్లాతూ 100 రూపాయలు సభ్యత్వ రుసుమును చెల్లించిన సభ్యుడు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో అండగా నిలవడం జరుగుతుందని జనవరి నెలలో టిడిపి కార్యకర్త గొల్ల కృష్ణంరాజు మరణించిగా వారి భార్య దుర్గకు 5 లక్షల రూపాయల రుసుమును బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని ఈమొత్తం రూపాయలు వారి కుమారుడు కుమార్తెల సంక్షేమానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు వెంద్ర శ్రీనివాస్ ఉప్పులూరి చంద్రశేఖర్ గొంతెన శ్రీనివాస్ గూడూరి సుబ్బారావు నేదునూరి గంగాధర్ తిలక్ కొయ్యలగడ్డ గణపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల లో చేర్చండి బిడ్డ భవిష్యత్తు మాది

## 29 మంది విద్యార్థిని విద్యార్థులు చేరిక : ప్రధానోపాధ్యాయులు - భీమరాజు

ప్రజా భూమి, కామవరపుకోట



ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్చండి వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత మేం తీసుకుంటామంటూ రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమరాజు ప్రచా రం నిర్వహించారు.ఏలూరు జిల్లా లోని కామవరపుకోట మండలం రావికంపాడు గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు, వారి ఉపాధ్యాయులతో కలిసి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారము ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కలిసి దేవులపల్లి,పుట్లగట్లగూడెం, చక్రదేవరపల్లి,రావికంపాడు, మహాలక్ష్మి పురం, అమ్మపాలెం, వెంకటాపురం, నులకాని వారి గూడెం,సాయంపాలెం, వల్లంపట్ల, మల్లుకుంట, ఉప్పలపాడు, గొల్లగూడెం, గోపాల్ నగర్ కాలని,నారాయణపురం తిరుపతిపాడు మొదలైన గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం తీసుకుని విద్యావ్యవస్థను బాగు చేస్తుందని, పాఠశాలలో ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారని విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలలోనే మంచిగా ఉంటుందని, కాబట్టి తమ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని ప్రచారం చేస్తూ పిల్లలని చేర్చుకుంటున్నారు.అందులో భాగంగానే గత నాలుగు రోజుల నుండి 29 మంది బాలబాలికలను ఆరవ తరగతిలో చేర్చుకోవడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు తెలిపారు.

# ల్యాబ్ పరికరాలు సిద్ధం.. ప్రయోగాలు కీలకం: ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్

## పాఠశాలలకు రూ: 2 కోట్లుతో ల్యాబ్ పరికరాలు సమకూర్చిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.





విజ్ఞాన శాస్త్రానికి ప్రయోగశాల ఒక శక్తిమంతమైన అభ్యాసన వనరుగా గుర్తించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆ దిశగా దృష్టి సారించారు. విజ్ఞానశాస్త్ర విద్యలో అంతర్భామైన ప్రయోగశాల సైన్స్ కు చెందిన వివిధ భావనలు అర్థం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించడానికి ఇది ఉపయోగపడుతుందని ఎంపీ మహేష్ కుమార్ గుర్తించారు. ఎంపీగా బాధ్య తలు చేపట్టిన అనంతరం ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సందర్శన సందర్భంగా ల్యాబ్ పరికరాల కొరత ఉన్నట్లు ప్రధానోపాధ్యాయుల ద్వారా తెలుసు కున్నారు. ప్రయోగాలు చేయడం ద్వారా విద్యార్థులు ప్రత్యక్ష అనుభవ విజ్ఞానాన్ని పొందగలు గుతారని, ప్రయోగశాలల ద్వారా ఉపాధ్యా యులు విద్యార్థులలో పరిశీలన, వర్గీకరణ, విశ్లేషణ మొదలైన నైపుణ్యాలు పెంపొందించగలరని భావించిన ఎంపీ మహేష్ కుమార్ ల్యాబ్ పరికరాలు సమకూర్చుతానని ఎంపీ మహేష్ కుమార్ అప్పట్లో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎంపీ నిధుల నుంచి రూ.2 కోట్లు కేటాయించారు. ఏలూరు పార్లమెంటు పరిధిలో మొదటి విడతగా 50 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు రూ.4 లక్షల విలువైన ల్యాబ్ పరికరాలను ఇటీవల స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఇన్చార్జి కలెక్టర్ ధాత్రిరెడ్డి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, డిఈఓ వెంకట లక్ష్మమ్మ, అధికారులతో కలిసి ప్రధానోపా ధ్యాయులకు అందజేశారు. ఒక్కో పాఠశాలకు ఇచ్చిన కిట్లలో 250 వరకు భౌతిక, రసాయన, గణిత, సామాజిక శాస్త్రాల ల్యాబ్ పరికరాలు ఉన్నాయి. వీటి ద్వారా విద్యార్థులు ప్రయోగాలు చేయడం వల్ల వివిధ విజ్ఞాన శాస్త్ర విషయాలపై ఆసక్తి పెంచుకుని, వాటి గురించి తెలుసుకుని భవిష్యత్తుకు విజ్ఞానపరంగా బాటలు వేసుకునేందుకు దోహదం చేయనుంది.

### మలి విడతల్లో మిగిలిన పాఠశాలలకు ల్యాబ్ పరికరాలు పంపిణీ.

గతంలో ఏ ఎంపి చేయని విధంగా ఉన్నత పాఠశాలలకు ల్యాబ్ పరికరాలు సమకూర్చిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. మలి విడతల్లో మిగిలిన పాఠశాలలకు కూడా ల్యాబ్ పరికరాలు సమకూర్చు తామని ఎంపీ మహేష్ కుమార్ చేసిన ప్రకటనను ప్రధానోపాధ్యాయులు స్వాగతిస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలలో ప్రయోగాల తరగతుల నిర్వహణకు ల్యాబ్ పరికరాల కొరత అవరోధంగా మారింది. ఇకపై ఎంపీ మహేష్ కుమార్ సమకూర్చిన ల్యాబ్ పరికరాలతో ఫలవం తంగా నిర్వహించడానికి వీలు కలుగుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047

## డాక్యుమెంటులో జిల్లాస్థాయి ప్రణాళిక ప్రస్ఫుటంగా ఉండేలా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు మనస్సు పెట్టి పనిచేయాలి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.




జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా నియోజకవర్గాలు వారీగా స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ యాక్షన్ ప్లాన్ రూపొందించేందుకుగాను అధికారులకు రెండు రోజులు పాటు నిర్వహించిన వర్కుషాపులో ఉభయ జిల్లాల చీఫ్ ప్లానింగు అధికారులు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ సిబ్బందితో కలిసి తొలిరోజు వర్కుషాపులో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంటు రూపొందించడంపై జిల్లా కలెక్టరు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా వార్డు, గ్రామ సచివాలయాలు డేటా అనుగుణంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలు మనోభావాలు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ కు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుటలో ప్రత్యేక దృష్టి పెట్టారని ఇప్పటికే కుప్పం,పిఠాపురం, మంగళగిరి, ఉరవకొండ సహా నాలుగు నియోజకవర్గాలకు పైలెట్ ప్రాతిపదికన విజన్ డాక్యుమెంట్లు ఇప్పటికే సిద్ధం చేశారని తెలిపారు.ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుడానికి, ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచి పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దటకు రాష్ట్రం ప్రభుత్వం కృషి చేస్తోందని అందుకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ కోసం విజన్, ఆర్థికాభివృద్ధికి కీలక రంగాల పరంగా దృష్టి సారించాలని అన్నారు.ప్రజల జీవన ప్రమాణాల పెంపు, సుస్థిర మరియు పర్యావరణ అనుకూలమైన వృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు ఉద్యోగ అవకాశాలు పెంపుదల, భవిష్యత్తు నైపుణ్యాలు మరియు ఉద్యోగాల కల్పనకు, శ్రామికశక్తిని ప్రోత్సహం అందించే క్రమంలో దృష్టి పెట్టాలన్నారు.మహిళా సాధికారత – సంపూర్ణ మహిళా సాధికారత సాధనకు ఉపకరించే అంశాలు, రైతుల ఆకాంక్షలు, బలహీన వర్గాల వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్లాన్ లో స్పష్టంగా పొందుపరచాలని అన్నారు. .పాల ఉత్పత్తి పెంపుదలకు అవసరమైన అంశాలను ప్రణాళికలో పొందుపరచాలన్నారు. పారిశ్రామిక,పర్యాటక రంగ, ఫుడ్ ప్రోసెసింగు యూనిట్ల స్థాపన,వంటి అంశాలను ప్రణాళికలో జోడించాలన్నారు. 2047 నాటికి జాతీయ మరియు ప్రపంచ వేదికలపై ఆంధ్రప్రదేశ్ ఎలాంటి పాత్ర పోషించడం వంటి అంశాలపై, తలసరి ఆదాయం ఎలా పెంచాలి తదితర అంశాలు పొందుపరచి విజన్ డాక్యుమెంటు రూపొందించాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అన్నారు. ఈ వర్కుషాపులో ఉమ్మడి జిల్లాల ముఖ్య ప్రణాళిక అధికారులు సి.హెచ్. వాసుదేవరావు,కె.శ్రీనువాస రావు,విశ్రాంత జాయింటు డైరెక్టరు మరియు సీనియరు ఎకనామిక్ సలహాదారులు డి.వి.వి.సీతాపతిరావు, నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు,వివిధ శాఖల అధికారులు, సివిఏపి సిబ్బంది,ప్లానింగు టెక్నికల్ సలహాదారులు జి.దుర్గాప్రసాదు, డి.రామనాథ రెడ్డి,కె.రామ్ కిరణ్,పాల్గొన్నారు.

# నేడు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏజెన్సీకి రాక


## 2 రోజుల పాటు జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్న మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాభూమి, జీలుగుమిల్లి

రాష్ట్ర పౌర పౌరసరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ 22వ తేదీ మంగళవారం ఉదయ, 8.30 ని.లకు ఏలూరు నుండి బయలుదేరి 10. 30 ని.లకు బుట్టాయగూడెం మండలం రెడ్డి గణపవరం చేరుకొని, పునరావాస కాలనీలోని పేదలకు ఏఏవై కార్డులు అందజేస్తారు. అనంతరం 12 గంటలకు రౌతుగూడెం చేరుకొని పునరావాస కాలనీలోని పేదలకు ఏఏవై కార్డులు అందజేస్తారు. అనంతరం 1. 15 ని.లకు బర్రింకలపాడు చేరుకుంటారు. మధ్యాహ్న 2. 45 ని.లకు చంద్రన్న కాలనీ చేరుకొని పేదలకు ఏఏవై కార్డులు అందజేస్తారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం కోటరామచంద్రాపురం లోని ప్రభుత్వ అతిధి గృహంలో బసచేస్తారు. 23 వ తేదీ ఉదయం 9. 30 ని.లకు బుట్టాయిగూడెం మండలం పులిరామన్నగూడెం చేరుకొని గిరిజనులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారు. అనంతరం 11 గంటలకు బుట్టాయిగూడెంలో గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో చిల్లి మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఏలూరు చేరుకొని మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్లో ల్యాండ్ అసైన్మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు ఏలూరు నుండి విజయవాడ బయలుదేరి వెళతారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్ ఘన స్వాగతం పలికిన జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



3 రోజుల పాటు ఏలూరు జిల్లాలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ఏలూరుకు విచ్చేసిన పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు, ఏలూరు జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ కి ఏలూరు బైపాస్ వద్ద ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు) మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం తో కలిసి ఘన స్వాగతం పలికిన ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు .. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, దెందులూరు సమన్వయకర్త ఘంటసాల వెంకటలక్ష్మి, గోపాలపురం జనసేన ఇంచార్జీ దొడ్డిగర్ల సువర్ణ రాజు, నూజివీడు జనసేన ఇంచార్జీ బర్మా ఫణి తదితరులు పాల్గొన్నారు..

# అర్జీల పరిష్కారంలో జాప్యాన్ని సహించం..

## అర్జీల పరిష్కారంలో జవాబుదారితనం అవసరం..

## జిల్లాస్థాయి పీజీఆర్ఎస్కు 162 అర్జీలు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:



అర్జీల పరిష్కారంలో జాప్యాన్ని సహించబోమని జవాబుదారితనంతో అర్జీలను పరిష్కరించాలన్న ప్రభుత్వ లక్ష్యాలను నేరవేర్చేందుకు అధికారులు కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రజల నుంచి 162 అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రిజలు వారి సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం లభిస్తుందనే ఆశతో ఎండలను సైతం లెక్కచేయక సుదీర ప్రాంతాల నుండి వచ్చి సమస్యలపై ఆర్జీలను సమర్పిస్తున్నారన్నారు. వారి ఆశలను ఒమ్ము చేయకుండా జవాబుదారితనంతో అర్జీలను పరిష్కరించాలన్న ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అర్జీల పరిష్కారంలో జాప్యాన్ని సహించేది లేదని అర్జీదారులు సంతృప్తి చేందేలా సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.

రెవెన్యూ శాఖకు సంబంధించి 63, పోలీస్ శాఖకు 26, పురపాలక పట్టణాభివృద్ధి శాఖకు 14, సర్వే 8, విద్య 7, ఉపాధి కల్పన 6, పంచాయతీరాజ్ 4, వైద్య 4, విద్యుత్ 3, జలవనరులు 3, ఆర్డబ్ల్యుఎస్ 3, బిసి వెల్ఫేర్ 3, పౌరసరఫరాలు3, దేవాదాయ 2, మార్కెటింగ్ 2, రిజిస్ట్రేషన్ 2, హౌసింగ్, స్కిల్ దవలంప్మెంట్, విభిన్న ప్రతిభావంతులు, ఎక్సైజ్, మెప్మా, వ్యవసాయం, కోఆపరేటివ్, కార్మిక శాఖలకు సంబంధించిన ఒక్కొక్క అర్జీతో కలిపి మొత్తం 162 అర్జీలను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.

అర్జీల స్వీకరణలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్డీఏ పీడీ ఏ ఎన్ వి నాంచార రావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యనమలను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు

ప్రజాభూమి, తుని



జర్నలిస్టులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకుని వాస్తవిక కథనాలతో ప్రజా పక్షాన నిలవాలని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు కోరారు.సీనియర్ జర్నలిస్ట్ పసగడుగుల రాంబాబు ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు స్వాతి ప్రసాద్, అంజిబాబు,దేవవరపు కృష్ణార్జున రావు,రాకుర్తి రాంబాబు, శ్రీ నివాస్ తదితరులు ఇవాళ తేట గుంట క్యాంప్ కార్యాలయంలో యనమలను మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా యూనియన్ కూర్పు నేపథ్యంలో జిల్లా నాయకులు యనమల రామకృష్ణుడిని కలిశారు జర్నలిస్టుల సమస్యలను యూనియన్ నాయకులు యనమల దృష్టికి తీసుకుని రాగా వీటిపై ఆయన సానుకూలంగా స్పందించారు.ఈసమావేశంలో పొలమరశెట్టి మధు,బెక్కం శ్రీను, వాసు,చక్రీ,వెంకట్, స్వామి, ఎన్వీ, పారుపల్లి నవీన్, సాగర్,కందా చిట్టిబాబు, మూర్తి,పప్పు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీ రాణి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లో జాయిన్ అవుటకు మరో నాలుగు రోజులు గడువు

## శ్రీ సూర్య విద్యా సంస్థల అధినేత గొళ్ళుమళ్ళ వీరబాబు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో ఉన్న ఝాన్సీ రాణి కాలేజీ ఆఫ్ నర్సింగ్( శ్రీ సూర్య విద్యాసంస్థలు ) 2024 -25 విద్యా సంవత్సరంలో బిఎస్సి నర్సింగ్ జాయిన్ అవుదామని అనివార్య కారణాలవల్ల జాయిన్ కాకపోయినట్లయితే వారికి కూటమి ప్రభుత్వం మంచి సువర్ణ అవకాశాన్ని కల్పించినట్లు ఆ సంస్థ అధినేత కొల్లుమల్లా వీరబాబు సోమవారం తెలిపారు. ఏప్రిల్ 21వ తేదీ నుండి 25వ తేదీ లోగా మరో ఐదు రోజుల పాటు సమయాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా చెప్పారు పూర్తి వివరాల కోసం 99511331993 లేదా 9866950095 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి పూర్తి సమాచారాన్ని తెలుసుకోవాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. నిబద్ధతతో కూడుకున్న విద్యా బోధన ల్యాబ్ సౌకర్యం మంచి క్రమశిక్షణతో విద్యాభ్యాసం అందిస్తామని ఝాన్సీ రాణి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ అధినేత కొల్లుమళ్ళ వీరబాబు ఈ సందర్భంగా తెలిపారు.

# ఘనంగా శ్రీ గీతం 29వ వార్షికోత్సవం



ప్రజా భూమి గండేపల్లి.

ఘనంగా శ్రీ గీతం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 29 వ వార్షికోత్సవం శనివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాంతినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ గీతంలో విలువలతో కూడిన విద్యను గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా విధానంలో సుదీర్ఘ అనుభవం కలిగిన కరస్పాండెంట్ విఎస్పి చౌదరి ఈ 28 సంవత్సరాలలో ఎన్నో వందల విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. కరస్పాండెంట్ వి ఎస్ పి చౌదరి మాట్లాడుతూ తమ సంస్థ ప్రారంభించి 29 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. ఇన్ని సంవత్సరాలు పాటు విద్యాసంస్థను నిర్వహించడానికి తమ విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సిబ్బంది కారణమని తెలియజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, అతిథులు సత్తిబాబు, శ్రీనివాస్ ,గంగాధర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాలిక అప్పారావు ఆధ్యాత్మిక సేవలను, టిడిపి వాలంటరీ సేవలను అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట శెట్టిబలిజిపేటకు చెందిన ఆధ్యాత్మిక సేవకుడు పాలిక అప్పారావు ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా రెండు రోజులపాటు ఆ ఏర్పాట్లకు వాలంటరీగా సేవలందించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అంతేకాకుండా పండుగలకు, వ్రతాలకు, వివాహాది శుభకార్యాలకు ఉచితంగా పత్రులు, పాలకొమ్మలు, కార్తీక మాసంలో అరటి బొందలు అందిస్తూ మంచి సేవా తత్పరుడిగా పేరుగాంచిన పా లిక అప్పారావును జగ్గంపేట శాసనసభ్యు లు జ్యోతుల నెహ్రూ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ సభ్యుడిగా సభ్యత్వం తీసుకుని సభ్యత్వం కార్డు కూడా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ కష్టపడి పని చేసుకునే పాలిక అప్పారావు శ్రమ అనుకోకుండా దేవాలయాలకు, భక్తులకు, పేదవారి పెళ్లిళ్లకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుంటారని ఆయన తెలుగుదేశం పార్టీ సభ్యుడిగా పార్టీకి కూడా సేవలందిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయనను ఎమ్మెల్యే నెహ్రూ అభినందించడం జరిగిందని అన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక.

ప్రజాభూమి గండేపల్లి.



గ్రీవెన్స్ సెల్ ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక మండల తహశిల్దార్ కార్యాలయము వద్ద నిర్వహించారు. ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమమునకు తహశిల్దార్ ఆర్. శ్రీనివాసు, ఎంపీడీవో నాతి బుజ్జి , వ్యవసాధికారి సద్గురుమూర్తి, అగ్రికల్చరల్ డిపార్ట్మెంట్, ఎ.పి.ఎమ్. పి.సన్యాసి రావు , మండల విద్యాశాఖాధికారి ,వర్క్ ఇన్స్పెక్టర్, హౌసింగ్ డిపార్ట్ మెంట్, ఐసిడిఎస్ సూపర్వైజర్ , హెల్త్ అసిస్టెంట్, తదితర అధికారు పాల్గొన్నారు. గ్రీవెన్స్ సెల్ ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక ద్వారా రెవిన్యూ డిపార్ట్ మెంట్ సంబంధించిన డిజిటల్ సైన్ మిస్సింగ్ కొరకు 1 దరఖాస్తు వచ్చినది. విద్యాశాఖకు సంబంధించిన గండేపల్లి మండలంలోని గండేపల్లి 2 మరియు 3 ప్రైమరీ స్కూల్స్ గా కొనసాగించుట కొరకు 01 వచ్చినది. గండేపల్లి మండలానికి 02 పిర్యాదులు వచ్చినవి.

# అడ్డతీగల, ఏలేశ్వరం మండలాలలో ఉన్న కొన్ని గ్రామాలకు విద్యుత్ కి అంతరాయం

## చెట్లను పాదులను తొలగించే కార్యక్రమంలో భాగంగా విద్యుత్ ని నిలుపుదల చేస్తున్నాం

## జగ్గంపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరభద్రరావు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలంలోని అడ్డతీగల మండలం లోని కొన్ని గ్రామాలాలో గల విద్యుత్ వినియోగదారులకు మంగళవరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఏలేశ్వరంవిద్యుత్ సబ్స్టేషన్లో ఉన్న వై ఆర్ సి, జి వి పాలెం మరియు సిపిడబ్ల్యూఎస్ ఫీడర్లు పై ఉన్న చెట్లను మరియు ఫాదులను తొలగించటానికి మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తును నిలుపుదల చేస్తున్నాం అని జగ్గంపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వీరభద్ర రావు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో విద్యుత్ సబ్స్టేషన్లలో ఉన్న ఈ ప్రాంతాలలో విద్యుత్ని నిలిపి పోతున్నామని ఆయన ప్రకటనలో తెలిపారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని ఆయన ప్రకటనలో కోరారు. ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో గల రాజమండ్రి కాలనీ, చైతన్ నగర్, కోరి పేట, మరియు సి.రాయవరం, రమణయ్యపేట, గుంటువానుపాలెం, ఈ ఎల్ పురం, కిమ్మూరు, సారంపేటపాడు, పులిగోగులపాడు జడ్డంగి అన్నవరం గ్రామాలా పరిధిలో ఉన్నా వ్యవసాయ విద్యుత్ సర్వీసులుకు ,పంచాయతీ వాటర్ వర్క్ సర్వీస్లకు మరియు ఏలేశ్వరం నుండి జడ్డంగి అన్నవరం వెళ్లే దారిలో ఉన్న స్టోన్ క్రషర్లు అన్నింటికీ కూడా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును.ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి డిపార్ట్మెంట్ వారికి సహకరించవలసిందిగా కోరుతున్నాము.

# మల్లం సాంఘిక బహిష్కరణ పై పవన్ కళ్యాణ్ స్పందించాలి.

- మృతి చెందిన పల్లపు సురేష్ కుటుంబాన్ని పవన్ పరామర్శించాలీ
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు..
- పల్లపు సురేష్ కుటుంబాన్ని ఆదుకుంటాం
- ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజరు బాబు..

ప్రజా భూమిప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం మండలం మల్లం గ్రామంలో ఎస్సీలను సాంఘిక బహిష్కరణ చేసిన ఘటనపై నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించాలని ఈ నెల 16న విద్యుత్ పనుల్లో మరణించిన పల్లపు సురేష్ బాబు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం 7 గంటలనుండి 9 గంటల వరకు సిపిఐ, ఏఐటియుసి, దళిత హక్కుల సమితి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమైక్య తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మల్లం గ్రామం లో పర్యటించి జరిగిన సంఘటన తెలుసుకొని బాధి కుటుంబాన్ని పరామర్శించారు. అక్కడ రెండు రోజులు పాటు జరుగుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. సురేష్ బాబు చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మల్లం గ్రామానికి చెందిన ఒక అగ్రకులం వారి ఇంట్లో పల్లపు సురేష్ బాబు విద్యుత్ పనులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది. దానిపై ఇది వర్గాల పెద్దలు కూర్చుని కుటుంబానికి రెండు లక్షల 75 వేల రూపాయలు సహాయం చేయాలని నిర్ణయించడం జరిగింది. మమ్మలనే నష్టపరిహారం అడిగారనే ధోరణిలో అగ్రకులాల పెద్దలందరూ దళిత కుటుంబాలందరినీ సాంఘిక బహిష్కరించాలనేది నిర్ణయించుకుని గ్రామంలో ఉన్న దళితులకు పాలు తాగే చంటి పిల్లల సైతం పాలు ఇవ్వద్దని, టిఫిన్ సెంటర్ టిఫిన్లు వారికి అమ్మకూడదని, కిరణా వ్యాపారుల కిరాణా ఇవ్వకూడదని, చివరకు బయట నుండి వచ్చే చేపల గంపల్ని కూడా వెనక పంపడం జరిగిందని ఇది అవమానియా ఘటనని మధు అన్నారు. దీనిపై నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి కుటుంబానికి న్యాయం చేయాలని, అంతేకాకుండా భవిష్యత్తులో ఇలాంటి సాంఘిక బహిష్కరణ ఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత ఆయనకే ఉందని మధు అన్నారు. ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులపై చర్యలు తీసుకోవాలని మధు అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సును అమలు చేయాలని ఆయన కోరారు.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘాలుగా ఎన్నో ఆందోళన చేస్తున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పథకాల అమలు జరిగి ఉండుంటే ఈరోజు పల్లపు సురేష్ భవన నిర్మాణ కార్మికుడు ఎలక్ట్రీషన్కు 5 లక్షల ఆర్థిక సహాయం అందేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చంద్రన్న బీమా పథకం ద్వారా సురేష్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ప్రసాదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజర్ బాబు మాట్లాడుతూ పల్లపు సురేష్ బాబు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ప్రభుత్వం దృష్టికి పల్లపు సురేష్ మృతి విషయాన్ని తెలియజేస్తామని ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం అందించేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కేశవరపు అప్పలరాజు,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి శాఖ రామకృష్ణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నక్క శ్రీనివాసరావు, మహిళా సమైక్య తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి పి లావణ్య, కాకినాడ జిల్లా కన్వీనర్ భవాని, ఎస్సీ సంఘాలు, ప్రజా సంఘాలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర 25 వివాహ వార్షికోత్సవ వేడుకలు

## ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ మండపాక అప్పన్న దొర వెంకటలక్ష్మి దంపతుల 25వ రజితోత్సవ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జగ్గంపేట శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి దంపతులు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. అనంతరం వారి కుమార్తె వరుపుల సుమారిక దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వివాహ వేడుకలు నిర్వహించి దండలు,బంగారు ఉంగరాలు మార్పించి కేక్ కట్ చేసి వివాహ వార్షికోత్సవ వేడుక నిర్వహించారు. నియోజకవర్గంలో ని ప్రముఖులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి అప్పన్న దొర వెంకటలక్ష్మి దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అప్పన్నదొర మాట్లాడుతూ మా రజితోత్సవ వివాహ వేడుక సందర్భంగా మా అభిమాన నాయకుడు మా గురువు దైవం జ్యోతుల నెహ్రూ మణి పుణ్య దంపతుల ఆశీస్సులు తీసుకోవడం మా పూర్వజన్మ సుకృతం అని అన్నారు.

# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన జ్యోతుల నవీన్

## ఈ వారం అన్న క్యాంటీన్ దాత కీర్తిశేషులు మారిశెట్టి గోపాలకృష్ణ (గోపి) జ్ఞాపకార్థం వారి కుమారుడు పృథ్వీరాజ్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు మారిశెట్టి గోపాలకృష్ణ (గోపి) జ్ఞాపకార్థం వారి కుమారుడు మారిశెట్టి పృథ్వీరాజ్ (బిడ్డ) ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు కీర్తిశేషులుమారిశెట్టి గోపి జ్ఞాపకార్థం వారి కుమారుడు పృథ్వీరాజ్ ఆర్థిక సాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు,అడబాల వెంకటేశ్వరరావు, జాస్తి వసంత్, మారిశెట్టి గణేశ్వరరావు, మరిశెట్టి సత్యనారాయణ, మరిశెట్టి రాధ, మరిశెట్టి వినోద్, మరిశెట్టి పృథ్వీరాజ్, మరిశెట్టి ప్రధ్వి, మరిశెట్టి గణేష్ ,రేఖ బుల్లిరాజు, రాయి సాయి, దేగల సత్యనారాయణ, మరిశెట్టి గంగ, నాగిరెడ్డి అనిల్, గారపటి సత్తిబాబు పాల్గొన్నారు.

# నిర్వాసితుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





రాబోయే రోజుల్లో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిఒక్క నిర్వాసితునికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ నిర్వాసితుల పక్షాన అండగా ఉంటుందని ప్రజలు పక్షాన ఆంధ్ర రాష్ట్ర రైతాంగం పక్షాన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పక్షాన పోరాడుతుందని, కాంగ్రెస్ పార్టీ చైర్మన్ సోడదాసి మార్టిన్ లూథర్, వైస్ ఛైర్మన్ కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు పోలవరం నిర్వాసితుల సమస్యల కొరకు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు, సోమవారం వి ఆర్ పురం మండలంలో పోలవరం నిర్వాసిత గ్రామల్లో పర్యటించారు. ఈ మేరకు కమిటీ సభ్యులు మండలంలోని శ్రీరామగిరి, ముద్దుల గూడెం, రేకపల్లి ఎస్సీ కాలనీ, విఆర్ పురం బీసీ కాలనీ గ్రామాల్లో పర్యటించి నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దాదాపు ఒక లక్ష 6 వేల కుటుంబాలకు సంబంధించి ఈ కుటుంబాలు, ఈ గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి అందరికీ ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆయన మరణానంతరం రాష్ట్ర విభజన జరగటం తెలంగాణలోని కొన్ని ముంపు గ్రామాలను ఆంధ్రలో చేర్చడం కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కు జాతీయ హోదా ఇస్తూ ఖర్చు అయ్యే ప్రతి రూపాయి కూడా కేంద్రం భరిస్తుంది అని యువజన చట్టంలో పెట్టిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత మళ్లీ సర్వేలు చేయటం 41.15 మీటర్ల కే నీటి నిల్వను తగ్గిస్తే నిర్వాసితులకు అయ్యే ఖర్చు ఏ విధంగా తగ్గించాలా అని దురుద్దేశంతో బిజెపి ప్రభుత్వం మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో 41.15 మీటర్లు నీటి నిలవకు అయ్యే ఖర్చులు మాత్రమే ఇస్తాము అని 45.7 అడుగులు అంటే 150 అడుగుల వరకు నిలవ ఉంచితే ఒక లక్ష 6 వేల కుటుంబాలకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వలేము అని బడ్జెట్లో పెట్టిన తర్వాత నిర్వాసితులకు దాదాపు 80 వేల కుటుంబాలకు ఏ విధంగా డబ్బులు ఎగొట్టాలని బిజెపి నిర్ణయం తీసుకుంటే, దానికి టిడిపి కోటమి ప్రభుత్వం వంత పాడి సర్వే చేసి భూమికి భూమి చూపించి ఇల్లు వదిలేసారని పేర్కొన్నారు. 2017 నాటికి పది రోజులు తక్కువ ఉన్న 18 సంవత్సరాలు నిండలేదని వారిని పక్కన పెట్టారని, ఇప్పుడు దాదాపు 8 సంవత్సరాలయింది ఆ పిల్లలు పెద్దవాళ్ళు పెళ్లిళ్ల అయి పిల్లలు కూడా ఉన్నారని తెలిపారు. ఈ విధంగా పది సంవత్సరాల నుంచి ఒక కాలనీ ఇవ్వలేదు ఒక రోడ్ లేదు నిర్మించలేదు ఒక డ్రైనేజీ లేదు అన్ని సమస్యలతో నిర్వాసితులు సతమతమవుతున్నారని పేర్కొన్నారు. పోలవరం నిర్వాసితులకు పూర్తి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన షర్మిల రెడ్డి అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఇరిగేషణ్ అధ్యయన కమిటీ సభ్యులు డాక్టర్ టీ కే విశ్వేశ్వరరెడ్డి, ఏ ఎస్ ఆర్ జిల్లా అధ్యక్షులు శతకం బుల్లి బాబు, కమిటీ సభ్యులు, రంపచోడవరం నియోజకవర్గం ఇన్చార్జ్ పల్లాల రామలక్ష్మి, విఆర్ పురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అండీ మేని లీలా కృష్ణ నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పథకం అమలు చేయాలి
## -ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అర్హత కలిగిన విద్యార్థులందరికీ గతంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఉపతహసిల్దార్ మైనుద్దీన్ కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఈరేష్, పట్టణ కన్వీనర్ అఫ్రిద్ మాట్లాడుతూ, ఇప్పటికే విద్యా సంవత్సరం పూర్తయిన రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేసినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంట్లో చదివే ప్రతి ఒక్క విద్యార్థికి తల్లికి వందనం పేరుతో రూ.15 వేలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంరోజునే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసినట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం విద్యా సంవత్సరం ముగిసినా తల్లికి వందనం పథకం అమలు కాలేదని విమర్శించారు. ఈ పథకాన్ని నమ్ముకొని కొందరు ప్రైవేటు విద్యాసంస్థలలో తమ పిల్లలను చేర్పించారని, అయితే ఇప్పటికీ ఈ పథకం అందక పోవడంతో అప్పులు చేసి ఫీజులు కట్టాల్సి వస్తోందని పేర్కొన్నారు. వెంటనే తల్లికి వందనం పథకం నిధులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఈరేష్, పట్టణ కో కన్వీనర్ అజ్మల్, కమిటీ సభ్యులు మిఫుజ్, ఇస్మాయిల్, బిలాల్, సైపుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్ష ఫీజు చెల్లింపునకు నేడే చివరి గడువు

ప్రజాభూమి, అనంతపురము

ఈ ఏడాది ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు చెల్లించాల్సిన ఫీజు గడువు నేటితో ముగియనుంది. 12-05-2025 నుంచి 22-05-2025 వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సుప్పిమెంటరీ పరీక్షల పరీక్ష రుసుము చెల్లించుటకు ఈ నెల 22-04-2025తో ముగియనున్నదని అనంతపురం ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం.వెంకటరమణ నాయక్ తెలిపారు. ఇంటర్మీడియట్ ఫెయిలైన, అలాగే ఇంప్రూమెంట్ రాయనున్న విద్యార్థులు వెంటనే పరీక్ష రుసుము సంబంధించిన కళాశాలలో చెల్లించాలన్నారు. ఏదైనా ప్రైవేట్ జూనియర్ కళాశాల యజమాన్యం విద్యార్థుల ఫీజు బకాయి ఉన్నదని సాకు చూపుతూ విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టించుకోని ఎడల.. అలాంటి కళాశాలలపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు తప్పనిసరిగా పరీక్ష రుసుము చెల్లించాలని తెలిపారు. అలా చెల్లించలేని పక్షంలో సంబంధిత కళాశాల యజమాన్యం బాధ్యులవుతారని పేర్కొన్నారు.

# విద్యార్థులకుఇంటర్న్ షిప్ సర్టిఫికెట్లు అందజేసిన హెచ్ఎం సుబ్బారావు.



ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఇంటర్న్ షిప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. పదో తరగతి విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులో భాగంగా హిందూపురం పట్టణంలోని వివిధ సూపర్ మార్టు లలో ఇంటర్న్ షిప్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాపార లావాదేవీల మెలకువలను నేర్పించారు. హెూల్ సేల్ రిటైల్ అమ్మకాలపై విద్యార్థులకు వృత్తి విద్యా కోర్స్ ఉపాధ్యాయురాలు కేజియ తెలియజేశారు. ఇంటర్న్ షిప్ లో పాల్గొన్న విద్యార్థులకు సోమవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు ఆధ్వర్యంలో పిడి రామాంజనేయులు, ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్లను అందజేశారు.

# జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు.



## వ్యక్తికి తీవ్ర గాయాలు.

ప్రజాభూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షికి సమీపంలోని జాతీయ రహదారి బైపాస్ రోడ్డులో కొండూరు గ్రామానికి తిరిగే రహదారిలో కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం లేపాక్షి గ్రామానికి చెందిన ఓబులేసు అనే రైతు కుర్లపల్లి సమీపంలోని బోరు బావి దగ్గరకు ద్విచక్ర వాహనంపై వెళుతున్నాడు. జాతీయ రహదారి దాటుతుండగా హిందూపురం నుండి వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఓబులేసు ఎడమ కాలు పూర్తిగా దెబ్బతింది. ప్రమాదం జరిగిన వెంటనే చుట్టుపక్కల వారు ప్రమాద స్థలికి చేరుకుని ప్రమాద బాధితుడిని రోడ్డుపైకి తీసుకు వచ్చారు. హైవే అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకొని బాధితుడిని హిందూపురం ఆర్థో ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై నరేంద్ర మాట్లాడుతూ, రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను సులభంగా నివారించవచ్చున్నారు. అతివేగం ఎప్పటికీ ప్రమాద దాయకమన్నారు. వాహన చోదకులు రహదారి నిబంధనలను పాటించాలని ఎస్ఐ సూచించారు.

# ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు
## -ముగ్గురు అరెస్టు - 25 లీటర్ల కర్ణాటక మద్యం స్వాధీనం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో సోమవారం ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురిని అరెస్టు చేసి వారి నుండి 25 లీటర్ల కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య వివరాలను వెల్లడించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య సూచనల మేరకు పట్టణంలో ఎక్సైజ్ ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫారూఖ్, నారాయణస్వామిల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో నంది సర్కిల్ వద్ద మద్యం విక్రయిస్తున్న పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన మారుతీ, నారాయణ, రాజు ల మీద రెండు కేసులను నమోదు చేసి వీరు నుండి 25 లీటర్ల హైవార్డ్స్ విస్కీ మద్యం సీజ్ చేసి, నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించామని వివరించారు. ఈ దాడులలో వీరితో పాటు హెడ్ కానిస్టేబుళ్లు నరసింహా, వెంకటేష్, రమణ, సతీష్, కానిస్టేబుళ్లు అంజి, సురేష్, రవీంద్ర కుమార్, రంగధామ, శివ, సుధాకర్ రెడ్డి, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నట్టు సీఐ వివరించారు.

# కేఎం జకీవుల్లాకు కన్నీటితో అంతిమ వీడ్కోలు

**అశోక్ నగర్ ఖబరస్థాన్ లో అంత్యక్రియలు నిర్వహణ**
**పార్థివ దేహాన్ని మోసిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**
**నివాళులర్పించిన విప్ కాలవ శ్రీనివాసులు, మంత్రి సవితమ్మ, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, సాకే ఆదినారాయణ ఆలం నరసా నాయుడు**



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

గుండెపోటుకు గురై ఆదివారం ఆకస్మికంగా మరణించిన అనంతపురం నగరానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు కేఎం సైపుల్లా కుమారుడు కేఎం జకీవుల్లా అంతిమయాత్ర సోమవారం కన్నీటి వీడ్కోలు మధ్య సాగింది. చిన్న వయసులోనే ఆయన మరణించడం పట్ల పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, నగర ప్రముఖులు, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీకి మాజీ రాజ్యసభ సభ్యులు కేఎం సైపుల్లాతో పాటు, ఆయన కుటుంబ సభ్యులు పార్టీకి విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. ఈ నేపథ్యంలో యువనేత కేఎం జకీవుల్లా ఆకస్మికంగా మరణించడం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. జకీవుల్లా మృతితో వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. పార్టీ ప్రజా ప్రతినిధులు నేతలు దిగ్భ్రాంతికి గురయ్యారు. సన్నిహితులు, ఆత్మీయులు పార్టీ శ్రేణులు కన్నీటి పర్యంతమయ్యారు.

## జకీవుల్లా మరణం టీడీపీకి తీరని లోటు

కేఎం జకీవుల్లా ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మంత్రి సవితమ్మ, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు



పేర్కొన్నారు. కేఎం జకీవుల్లా పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. జకీవుల్లా పార్థివ దేహంపైస్థానిక అర్బన్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ జెండాలు కప్పారు. ఎమ్మెల్యే తో పాటు మంత్రి కవితమ్మ, విప్ కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు.. బాధిత మాజీ ఎంపీ సైపుల్లా, జకీవుల్లా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నా గెలుపు కోసం జకీవుల్లా ఎంతో కృషి చేశారు : ఎమ్మెల్యే దగ్గుపాటి

తన గెలుపు కోసం ఎంతో కృషి చేశాడని, అలాంటి వ్యక్తిని కోల్పోవడం నాకు వ్యక్తిగతంగా లోటని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. అనంతపురంలో అసెంబ్లీ ఎన్నికలకు పోటీలో ఉన్న తన గెలుపునకు జకీవుల్లా ఎంతో కృషి చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గుర్తు చేసుకున్నారు.

## పాడె మోసిన ఎమ్మెల్యే, నేతలు

జకీవుల్లా పార్థివదేహాన్ని ఉంచిన పాడెను మృతుడి ఇంటి వద్ద నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మోసారు. అశోక్ నగర్ లోని ఖబరస్తాన్ లో







అంత్యక్రియల్లో ఎమ్మెల్యేతో నేతలు పాల్గొన్నారు. అంత్య క్రియల సమయంలో ఎమ్మెల్యే ఉద్వేగానికి గురయ్యారు. అంతిమయాత్రలో భారీగా పాల్గొన్న జిల్లా టీడీపీ నాయకులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు, ముస్లిం సోదరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## జకీవుల్లా ఆకస్మిక మరణం ఎంతగానో కలచివేసింది: కాలవ శ్రీనివాసులు

సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జకీవుల్లా ఆకస్మిక మరణం ఎంతగానో కలచివేసిందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆవేదన చెందారు. అనంతపురం నగరంలో సోమవారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలతో నివాళులు అర్పించారు. జకీవుల్లా పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి కోరుకుంటూ శ్రదంజలి గడించారు.మాజీ ఎంపీ సైపుల్లా, జకీవుల్లా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

## జకీవుల్లా మరణం పార్టీకి తీరని లోటు : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

జకీవుల్లా ఆకస్మిక మృతి తెలుగుదేశం పార్టీకి నగరంలో తీరని లోటు అని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జకీవుల్లాకు భౌతిక కాయాన్ని సందర్శించి ఘన నివాళు లర్పించారు. మాజీ ఎంపీ(రాజ్యసభ) సైపుల్లా, జకీవుల్లా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం జకీవుల్లా ఎంతో కృషి చేశారు అని ఎంపీ తెలియజేశారు.

# నిందితులు తరచూ న్యాయవాదులను సంప్రదించాలి -ఉపకారాగారంలో కులవివక్షకు తావులేదు

**-అర్హత ఉంటే ఉచిత న్యాయ సహాయం**
**-జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేసుల వివరాలను తెలుసుకొనేందుకు ఉపకారాగారంలో ఉన్న నిందితులు తరచూ న్యాయవాదులను సంప్రదించుకునే అవకాశం ఉందని జిల్లా న్యాయ అధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ సూచించారు. బంధువుల ద్వారా న్యాయవాదులకు సమాచారం అందించి కలుసుకోవచ్చున్నారు. సోమవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగారంలో ఉన్న నిందితులు, ఎప్పటినుంచి కారాగారంలో ఉంటున్నారు, ఎలాంటి నేరాలు చేశారు, న్యాయవాదులు ఉన్నారా, వైద్య సదుపాయం, భోధన పదార్థాల నాణ్యత తదితర అంశాలను నిందితులతో నేరుగా



అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఉపకారాగారంలో 18 ఏళ్ల లోపు, 70 సంవత్సరాలు పైబడిన నిందితులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. అదే విధంగా ఉపకారాగారంలో అధికారులు, సిబ్బంది కుల వివక్ష ప్రదర్శిస్తుంటే తెలియజేయాలని, జైళ్లలో కుల వివక్షకు తావు లేదన్నారు. ఇకపోతే నిందితులు తరచూ బంధువులను కలుసుకుంటున్నారా, కేసుల విషయాలను చర్చిస్తున్నారా అన్న అంశాలపై న్యాయమూర్తి ఆరా తీశారు. కేసుల విషయంపై తరచూ న్యాయవాదులను సంప్రదించి తెలుసుకోవాలన్నారు. అర్హత ఉన్న నిందితులు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని శివప్రసాద్ యాదవ్ తెలిపారు. అదేవిధంగా దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న నిందితులు కూడా సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఇందులో భాగంగా ఇరువురు నిందితులు వైద్య పరంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మెరుగైన చికిత్సలు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఉపకారాగార అధికారి హనుమప్పకు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కళావతి, సంతోషి కుమారి, మురళి, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యపై క్షేత్రస్థాయిలో పర్యటించాలి -పన్ను రాయితీలపై ప్రజలకు అవగాహన కల్పించండి

**-ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి**
**-సమీక్షా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



నీటి సమస్య పరిష్కారానికి అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రస్తుత వేసవిలో ప్రజల నుండి నీటి సమస్యపై ఫిర్యాదులు లేకుండా చూసుకోవాలని సూచించారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో నీటి సమస్య, పన్నుల వసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని వార్డులలో వాటర్ లీకేజ్ లు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి ఎప్పటికప్పుడు లీకేజీలను అరికట్టాలన్నారు. అన్ని వార్డులకు కొళాయి నీరు పంపిణీ చేయాలని, నీటి సమస్యల గురించి ప్రస్తావన వచ్చినప్పుడు ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. మద్యం సేవించి విధులను నిర్వర్తిస్తున్నట్టు తెలిస్తే, వారిపైన తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే విధంగా సచివాలయాల ఎమ్యూనిటీ కార్యదర్శులు అందరూ అన్ని వార్డులలో నీటి సమస్యలు ఏ విధంగా తలెత్తుతున్నాయని క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. దీనికి తోడు అందరూ సమిష్టిగా పనిచేసి నీటి సమస్యలు లేకుండా చేయాలని తెలియజేశారు. ఇకపోతే పన్నుల వసూళ్లలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆస్తి పన్ను అపరాధ రుసుములో 50 శాతం రాయితీ, ముందస్తుగా పన్ను చెల్లిస్తే ఐదు శాతం రాయితీ గురించి పన్ను చెల్లింపుదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అధిక మొత్తంలో పన్నుల వసూలు ద్వారా ఆయా ఆయా వార్డుల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డి.ఈ.ఈ. ఆనంద్ రాజు, ఏ.ఈ. లు జనార్ధన్, ధీరజ్, సచివాలయ అడ్మిన్, ఎమ్యూనిటీ కార్యదర్శులు, ఫిట్టర్లు, వాటర్ మెన్ లు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి -పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పూర్తిస్థాయిలో విద్యాసంవత్సరం ముగియకుండానే వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రచారాలు, అడ్మిషన్లు చేసుకుంటున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు నిర్వహిస్తూ యూకేజీ నుండి పదవ తరగతి వరకు రూ. 22 వేల నుండి రూ.34 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దీనికి తోడు ఈ పాఠశాలలోనే




పాఠ్య పుస్తకాలు, ఇతర సామాగ్రి కొనుగోలు చేయాలని నిబంధనలు విధించి మరో రూ. 5 వేల నుండి రూ.9 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. సంవత్సరం పూర్తికాక ముందే వచ్చే సంవత్సరానికి సంబంధించి పాఠ్యపుస్తకాలు కొనాలని విద్యార్థి తల్లిదండ్రులను మానసిక ఒత్తిళ్లకు గురి చేస్తున్నారని వాపోయారు. విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాలు కల్పించకుండా వేల రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. చైతన్య పాఠశాలలోనే కొత్తగా సి బ్యాచ్ ని ప్రారంభించి ఫీజులు బాగా కట్టే విద్యార్థులను సెలెక్ట్ చేసుకుని ఈ పాఠశాలలోనే ప్రత్యేకంగా నాలుగు గదులలో తరగతులు నిర్వహిస్తూ సి బ్యాచ్ విద్యార్థులకు ఆరో తరగతికి నుంచి తొమ్మిదవ తరగతి వరకు రూ.48 వేల నుండి రూ.63 వేల వరకు ఫీజులు పెట్టి కొత్త వ్యాపారాన్ని ప్రారంభించారని ఆరోపించారు. దానితోపాటు విద్యార్థుల తల్లితండ్రుల్ని ఆకర్షితమైన పేర్లు పెట్టి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. సంబంధిత యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, పాఠశాల పైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భగత్, నందీష్, రాజు, దిలీప్, నరేష్, అక్షయ్ కుమార్, నరేంద్ర, లోకేష్, ప్రవీణ్, తిప్పేస్వామి, వీరేష్ పాల్గొన్నారు.

# హజ్ కమిటీ సభ్యుడికి ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన హాజ్ కమిటీలో హిందూపురం పట్టణానికి చెందిన సీనియర్ టిడిపి మైనార్టీ నాయకులు డైమండ్ బాబాసాబ్ కు అవకాశం దక్కింది. ఈ సందర్భంగా సోమవారం హిందూపురం మున్సిపల్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైమండ్ బాబాను ఘనంగా సన్మానించారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో




సీనియర్ ఉర్దూ ఉపాధ్యాయులు ఐనుద్దీన్ ఆధ్వర్యంలో ఉర్దూ ఉపాధ్యాయులు డైమండ్ బాబా తో పాటు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఉపాధ్యాయులు పటాన్ ఇమ్రాన్ ఖాన్, సమీవుల్లా, వాసిం, జబీవుల్లా పాల్గొన్నారు.

## రుతుపవనాల కంటే ముందుగా పొలంలో విత్తనాలు చల్లి అధిక దిగుబడి సాధించవచ్చు



ప్రజా భూమి ముద్దనూరు

ప్రకృతి వ్యవసాయంలో రుతుపవనాల కంటే ముందుగా పొలంలో విత్తనాలు చల్లి అధిక దిగుబడి సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రాజుగురువాయపల్లె లో సోమవారం పకృతి వ్యవసాయ విభాగంలో యల్ 1 గా పని చేస్తున్న రాజుల రామ సుధ పొలంలో( పి.యం.డి.యస్) పద్ధతి ఋతుపవనాల కంటే ముందుగా విత్తనము చల్లే పద్ధతిని అమలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పద్దతిలో 32 రకాల విత్తనాలను ఉపయోగించి పొడి నేలలో సాగు చేయడం జరుగుతుంది అన్నారు.ఇందులో భాగంగానే పప్పు ధాన్యాలు,చిరు ధాన్యాలు,నూనె గింజలు,ఆకు కూరలు,తృణ ధాన్యాల విత్తనాలను ఉపయోగించి బీజామృతం, బంక మట్టి, ఘన జీవామృతం,బూడిద,తో ముందుగా ఫెలిటైజేషన్ (పలధీకరణం)చేసి తదుపరి పొడి నేల లో విత్తనాలను చల్లడం జరుగుతుంది అన్నారు.ఈ విధంగా చేయడం వలన నేలలో చల్లిన విత్తనాలు దాదాపు ఆరు నెలల కాలం విత్తనం లోపల బీజం దెబ్బతినకుండా వర్షము పడినప్పుడు మొలకెత్తుతుంది అన్నారు.బెట్ట పరిస్థితి ల్లో కూడా పంట ఎదిగి ,భూమిలో కలియ దున్నడం వలన నేల సారవంతం అవుతుంది అన్నారు.అలాగే వర్షము పడ్డప్పుడు భూమి కోతకు గురికాకుండా కాపాడుతూ భూమి సారవంతం చెంది సాగు చేసే పంటలు మంచి దిగుబడులను అందిస్తుంది అన్నారు.ప్రతి రైతు ఈ పద్ధతిని అవలంభించి సాగు చేసుకున్నట్లయితే బెట్ట పరిస్థితుల్లో కూడా సాగు చేసిన పంటలను కాపాడుకొని మంచి దిగుబడులను సాధించవచ్చును అన్నారు. పకృతి వ్యవసాయ విభాగ సిబ్బందితో కలసి ప్రయోగాత్మకంగా ఈ పద్దతిలో ఘన జీవామృతం చల్లి తదుపరి విత్తనాలను భూమి పైన చల్లడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ విభాగ సిబ్బంది యన్ యఫ్ ఏ మేరీ, డి యమ్ యమ్ టి నూజహత్ యల్ 1 లు రామ సుధ, మునిభూపాల్, పకృతి వ్యవసాయ సిబ్బంది రమణ,శ్రీదేవి, పుష్పవతి, రామాంజినమ్మ, యమున, సల్మా,నిర్మల,పూజిత, సుభాష్ చంద్ర బోస్,సురేంద్రశ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## పావలా వడ్డీ నిధులను వెంటనే రైతుల ఖాతాలలోకి జమ చేయాలి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పావలా వడ్డీ నిధులను వెంటనే రైతులకు ఖాతాల లోకి జమ చేయాలి అని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ను కోరారు. రాష్ట్రంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులు పది జిల్లాల పరిధిలో ఉన్నాయ న్నారు.లక్షలాది మంది రైతులు బ్యాంకు ఖాతాదా రులుగా ఉండడంతోపాటు రైతులు పంట రుణాల ను కూడా తీసుకోవడం జరిగిందన్నారు. అయితే రైతులు మొత్తం ఏడు శాతం వడ్డీ కడితే అందులో రాష్ట్ర ప్రభుత్వం మూడు శాతం (పావలా )వడ్డీని రైతులకు వెనక్కు ఇవ్వడంజరుగుతుందన్నారు. రు రుణాల రెన్యూవల్ సమయంలో రైతులు వడ్డీ కడితే ప్రభుత్వం తర్వాత పావలా వడ్డీ యెంత అవుతుందో అంత రైతుల ఖాతాలలోకి జమచేయ డం జరుగుతోందన్నారు .రాష్ట్రంలో వున్న అన్ని బ్యాంకులు రైతులకు రావలసిన పావలా వడ్డీ నిధులను ఇప్పటికే రైతుల ఖాతాలలోకి జమచేయ డం జరిగిందని, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మాత్రం రైతుల ఖాతాల్లో పావలా వడ్డీ ఇంకా జమచేయలేదన్నారు .పంట రుణాలను రెన్యూవల్ చేసే ప్రక్రియ ప్రారంభ మౌతుంది కాబట్టి,గత ఏడాది దుర్భిక్ష పరిస్తుతులతో రైతులు దెబ్బతిన్నారని, ప్రభుత్వం కూడా నిధులను బ్యాంకుకు అందించడం జరిగిందన్నారు కావున రైతులకు రావాల్సిన పావలా వడ్డీ నిధులను వెంటనే రైతుల ఖాతాల లోకి జమ చేయాలని ఆయన కోరారు.

## హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషాను కలిసిన మైనార్టీ మత పెద్దలు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకు లు షేక్.మహబూబ్ బాషా రాష్ట్ర నామినేటెడ్ హజ్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా పులివెందుల మజీద్ మత పెద్దలు, ముత్తు వలీలు, ముస్లిం సోదరులు మహబూబ్ బాషాను ఆయన స్వగృహంలో సోమవారం కలసి దుష్యాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మైనార్టీల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

## పండ్ల మొక్కల పెంపకం పై రైతులకు శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి రైతు సేవా కేంద్రంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం మరియు సేట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో పండ్ల మొక్కల పెంపకం పై ప్రకృతి వ్యవసాయ యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వేంపల్లి, వేముల, చక్రాయపేట మండలాలలో సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో మొక్కలు తీసుకున్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. మొక్కలు ఎంపిక, నాటే విధానం గురించి, కొమ్మ కత్తిరింపుల గురించి సేట్రీస్ సంస్థ ప్రతినిధి హరుణ్ వివరించారు. పురుగు,తెగుళ్ల నివారణకు, మొక్కల పెరుగుదలకు పాటించవలసిన సేంద్రియ వ్యవసాయ పద్ధతుల గురించి సుస్థిర వ్యవసాయ కేంద్రం పి.ఓ రవితేజ వివరించారు. మొక్కలలో వేరుకుల్లు నివారణ కు ట్రైకోడెర్మ, సుడోమొనాస్ కల్చర్ వాడడం, ఆకుముడత, దోమ కు వేప నూనె, కానుగ నూనె స్ప్రే చేయడం, పిండినల్లి కి తుమ్మకాయల కషాయం లేక గంజి,ఇంగువ ద్రావణం స్ప్రే చేయాలని ప్రొజెక్టర్ ద్వారా అధికారులు చూపించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సాగర్, భాస్కర్,శివర్జన్ రెడ్డి, అశోక్, ప్రత్యక్ష, జ్యోతి, భవాని, రైతులు హాజరయ్యారు.

## నరకానికి స్వాగతిస్తున్న రహదారులు, చోద్యం చూస్తున్న హైవే రోడ్డు కాంట్రాక్టర్లు :సిపిఐ

### హైవే రోడ్డు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం దుమ్ము ధూళితో ప్రజలకు నరకం: సిపిఐ

ప్రజాభూమి పోరుమామిళ్ల:

ప్రజల కాలు విరిగిన, చెయ్యి విరిగిన, కిందపడిన నడుముఫ్రాక్చర్ అయిన వాహనాలు ఇరుక్కుపోయిన, వాహనాల టైర్లు పాడైపోయిన ఎవరు ఏ విధంగా ఇబ్బంది పడితే మాకేంటి అన్న రీతిలో హైవే రోడ్డు కాంట్రాక్టర్లు ఉన్నారని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, వారి బృందంతో రోడ్డు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి రోడ్డు పనులు జరుగుతున్నప్పటికీ, ఎక్కడపడితే అక్కడ గుంతలు తీయడం, రోడ్డుపైన ఎలాంటి సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోవడం, రోడ్డు పూర్తిస్థాయిలో రోడ్డుపై కంకర తోలి, ప్రజలకు నరకానికి రహదారులు స్వాగతించే విధంగా తయారు చేయడం, ఒక సైడు పూర్తిగా రోడ్డు అయిపోయిన తర్వాత మరోపక్క రోడ్డు వేయకపోవడం,



మమ్ములను అడిగే అధికారి గాని, అడిగే నాయకులు గానీ ఎవరున్నారు అన్న రీతిలో హైవే రోడ్డు కాంట్రాక్టర్లు వ్యవహరించడం చాలా బాధాకరమని వారు అన్నారుఅలాగే తారు రోడ్డు ను తొలగించకుండా నామాల వలె గీతాలు పెట్టి కంకర తోలి, ట్యాంకర్లతో నీళ్లు చల్లడం, రోలర్ తో తొక్కివడం లాంటి పనులు రోడ్డు కాంట్రాక్టర్లుపట్టించుకోకపోవడం ,జరుగుతుంది. అలాగే దుమ్ము ఎక్కువగా కావడం వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడం ప్రమాదాలు జరుగుతున్నాయి ప్రధానంగా అమరావతి రాజధానికి వెళ్లే ప్రధాన రహదారి కడప టు విజయవాడ ప్రధాన రహదారి అయినందువలన ప్రతిరోజు వేల వాహనాలు,



తిరుగుతున్నాయి కనుక ఉన్నతాధికారులు వెంటనే చొరవ తీసుకొని ఆటో, జీప్ బైకు, బస్సు లాంటి వాహనాలు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఈ సమస్యలపై ఆర్ అండ్ బి అధికారులు ముద్దు నిద్ర వేడి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని వారు కోరారు ఈ సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అవసరమైతే రిలే దీక్షలు ప్రారంభించి ప్రజల ఇబ్బందులు నెరవేర్చే వరకు పోరాటంలో ముందు ఉంటామని వారు అన్నారుఈ కార్యక్రమంలో బద్వేల్ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ ,చెన్నయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలను మోసం చేయాలని ప్రయత్నిస్తే చంద్రబాబు పార్టీకి పుట్టగతులుడవు

### అబద్దాన్ని నిజం చేయడం తెలుగుదేశం నాయకులకు వెన్నతో పెట్టిన విద్య
### వైఎస్ కుటుంబ సొంత డబ్బుతో ముస్లింలకు ఈద్గా ఏర్పాటు : మైనార్టీ నాయకులు



ప్రజాభూమి, పులివెందుల

ముస్లింలను మోసం చేయాలని ప్రయత్నిస్తే చంద్ర బాబు పార్టీకి పుట్టగతులుండవని మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, వైకాపా నూర్ భాషా సంఘం అధ్యక్షుడు రసూల్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ నూరుల్లా, కౌన్సిలర్ ఖాదర్ వల్లి లు హెచ్చరించా రు. సోమవారం పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అబద్ధాన్ని నిజం గాను నిజాన్ని అబద్ధం గాను ధ్రువీకరించడంలో తెలుగుదేశం పార్టీకి వెన్నతో పెట్టిన విద్యలా తయారైందన్నారు. ముస్లిం సోదరులకు వ్యతిరేకంగా ఉన్న ఈ వక్ఫ్ సవరణ బిల్లుకు చంద్రబాబు నాయుడు మద్దతు ఇవ్వడం దారుణమైన విషయం అన్నారు. అయినా కూడా తెలుగుదేశం శ్రేణులు ఈ విషయాన్ని బహిరంగంగా ఒప్పుకుంటూ అదేదో గొప్పగా చెప్పుకుంటున్నార ని,సాక్షాత్తు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఈ బిల్లుకు మద్దతిచ్చిన చంద్రబాబును దుర్మార్గుడిగా వర్ణించార న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ బిల్లుకు మద్దతు ఇవ్వకుంటే పాస్ అయ్యేది కాదు అని మమతా బెనర్జీ పేర్కొన్నారని వారు గుర్తు చేశారు. వైయస్ఆర్ సీపీ ముస్లింలకు అనుకూలం గా వక్ఫ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి మోడీకి సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో వాజ్యం వేయడం నిజం కాదా? అని వారు ప్రశ్నించారు. అలాగే పులివెందుల ముస్లిం సోదరులకు తమ సొంత నిధులతో ఈద్గా మైదానం ఏర్పాటు చేసినవ ఘనత వైయస్ కుటుంబానిది అని అన్నారు. అభివృద్ధిలో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ లోని మసీదులకు ఎంపి వైయస్ అవినాష్ రెడ్డి నిధులు ఇప్పించి మసీదులను అభివృద్ధి చేయడం వాస్తవం కాదా అని అన్నారు.పులివెందులలో ఉన్న పేద ముస్లిం పిల్లల కోసం అరబిక్ కాలేజ్ (మదరస) కోసం ఏడు ఎకరాల భూమి వారి సొంత నిధులతో కేటాయిం చడం ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే అని వరన్నారు. కరోనా సమయంలో టిడిపి నాయకులు ఇంటికి పరిమితమైతే వైసీపీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి క్వారెంటెన్ ఏర్పాటు, నిత్యావసర సరుకులు, కూరగాయలు, వైద్య సదుపాయాలు కల్పించడం వాస్తవం కాదా? . వైయస్ కుటుంబ సభ్యులు ఇస్మాయిల్ కుటుంబానికి ఏమి చేసింది ఎంత వరకు ఆయన కుటుంబాన్ని ఆదరించిందో ఇస్మా యిల్ కుటుంబసభ్యులను అడిగితే తెలుస్తుంద న్నారు. ఆయన అంతిమ సంస్కారానికి ముఖ్యమై న వైసీపీ నాయకులు పాల్గొనడం కూడా జరిగింద న్నారు. కరోనా కష్టకాలంలో ప్రజల సేవయే తమధ్యే యంగా ప్రభుత్వ అధికారులు రూల్స్ ప్రకారం ఒప్పుకోక పోయినా ప్రజాదర్బార్ లో పాల్గొంటే యంపీ అవినాష్ రెడ్డి, పాడా అధికారి అనిల్ కుమార్ రెడ్డి లకు ఆరోగ్యం క్షీణించలేదా అని ప్రశ్నించారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి బంగారు అంగడి అబ్దుల్ గఫూర్, ఇస్మా యిల్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వారి కుటుంబాలను పరామర్శించ డం జరిగిందనన్నారు. ఇప్పటికైనా వైయస్ కుటుంబ సభ్య లపై అసత్య ఆరోపణలు మానుకోవాలని వారు హితవు పలికారు ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా పట్టణ ఇన్చార్జ్ జహీర్,హరీష్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## అంధకారంలో పులివెందుల : వీధి దీపాలు వెలిగించే నాధుడే లేడు

### వచ్చిన వీధిదీపాలు ఎక్కడ
### గుడ్డి మబ్బులో నడుస్తున్నామంటున్న పాదచారులు
### చర్యలు తీసుకునే నాథుడే లేరా
### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేలూరు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలో శ్రీనివాస థియేటర్ నుండి గాంధీ సర్కిల్ వరకు, గాంధీ సర్కిల్ నుండి కొత్త ఆర్టీసీ బస్టాండ్ వరకు, పార్నపల్లి రోడ్డు సర్కిల్ నుండి, నల్లపురెడ్డి పల్లె వైఎస్ఆర్ సర్కిల్ వరకు, నల్లపురెడ్డి పల్లె వైఎస్ఆర్ సర్కిల్ నుండి మున్సిప ల్ కార్యాలయం వరకు వీధిలైట్లు రాత్రిపూట వెలగకపోవడంతో వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేలూరు శ్రీనివాసరెడ్డి మున్సిపల్ అధికారులపై ధ్వజమెత్తారు. ఈ సంద ర్భంగా ఆయన సోమ వారం విలేక రులతో మాట్లా డు తూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పులివెందుల ను ఎంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఊరు చుట్టూ రింగ్ రోడ్లువేయించి వాటి మధ్యలో బటర్ఫ్లై లైట్లను వేయించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నంతకాలం వీధిలైట్లు వెలుగు తూ ఉండేవి ప్రభుత్వాలు మారాక వీధిలైట్లు వెళ్లకుండా పోయాయి. గత ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న వీధిలైట్లు వెలగకపోవడం విడ్డూరంగా ఉండేది. ఎందుకు ఎలగలేదు అంటే పనులు జరుగుతున్నాయి అందుకే వెలగలేదని మునిసిపల్ అధికారులు ప్రజలను నాయకులను తప్పుదోవ పట్టించాలని ఆయన అన్నారు. కానీ ఇప్పటికీ వీధిలైట్లు వెలగకపోవడం చాలా దారుణమని ఆయన అన్నారు. పార్నపల్లి రింగ్ రోడ్డు నుండి రంగనాథ స్వామి దేవాలయం నల్లపురెడ్డి పల్లె రింగ్ రోడ్డు వరకు తెల్లవారుజామున మహిళలు, వృద్ధులు వాకింగ్ చేస్తూ ఉంటారు. ఆ సమయంలో ఏదైనా ప్రమాదాలు కానీ దొంగతనాలు కానీ జరిగితే ఎవరు బాధ్యులని ఆయన అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పోల్ మార్చిపోలు లైట్ వెలిగే విధంగా అయినా చూడాలని ఆయన కోరారు.

## దెబ్బతిన్నా అరటి పంట రైతులకు జనసేన పార్టీ అండగా ఉంటుంది.- జనసేన నేత దాసరి రవిశంకర్.

### -వేముల మండలంలో దెబ్బతిన్న అరటి పంటలను పరిశీలించిన దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేముల


దెబ్బతిన్నా అరటి పంట రైతులకు జనసేన పార్టీ అండగా ఉంటుందనీ, నష్టపోయిన రైతులకు సకాలంలో నష్టపరిహారాన్ని అందించేందుకు జనసేన పార్టీ కృషి చేస్తుందని జనసేన నేత డాక్టర్ దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం వేముల మండల పరిధిలోని స్థానిక వేముల, మీదిపెంట్ల, వేల్పుల గ్రామాలకు సంబంధించిన అరటిపంట గత శుక్రవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు, వడగండ్ల వర్షానికి పలు గ్రామాల్లో అరటి పంటలు నేలకొరిగి తీవ్ర నష్టం వాటిల్లిన విషయాన్ని తెలుసుకున్న జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ అక్కడికి వెళ్లి పరిశీలించారు. అందులో భాగంగా రైతులతో కలిసి మాట్లాడి సంబంధిత పెట్టుబడి వివరాలు మరియు వాటిల్లిన పంట నష్టం పై ఆరాదీశారు. అనంతరం దాసరి రవిశంకర్ మాట్లాడుతూ... వేముల మండలంలో దాదాపు 210 హెక్టార్లు కు పైగా పంటలు దెబ్బతిన్నట్లు తెలుస్తోందనీ. మరో 10 రోజుల్లో చేతికి వచ్చే పంట మరియు మరో రెండు నెలల్లో పంట చేతికొచ్చే సమయంలో ఇలా ఈదురు గాలులకు నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరటికి ఎకరాకు రూ. 1.40 లక్షలు వరకు పెట్టుబడులు అయ్యాయి అని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇలాంటి సమయంలో పంట నష్టపోవడంతో పూర్తిగా నష్టాన్ని తెచ్చిపెట్టిందని స్థానిక రైతులు తెలియజేశారు. అయితే ఈ విషయాన్ని జనసేన జిల్లా నాయకులతో కలిసి పార్టీ అధిష్టానం వరకు సమస్యను తీసుకెళ్లి పరిష్కార మార్గం వైపు అడుగులు వేస్తామని, నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం అనీ భరోసాని ఇచ్చారు. నష్టపోయిన రైతాంగానికి వెన్నుదన్నుగా ఉంటామని రైతులను అన్ని విధాల ఆదుకుంటాం పంట నష్టము జరిగిన రైతులకు ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం జరిగే విధంగా కూటమి నాయకుల ద్వారా కూడా సహాయం చేసిన కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకుడు నాగ మల్లిఖార్జున, చెన్నకృష్ణా రెడ్డి, గంగులయ్య, రమణయ్య మరియు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌తో మహిళలకు మరింత భద్రత..

### సైబర్ నేరాలకు 1930 టోల్ ఫ్రీ తో అడ్డుకట్ట..

### జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:



మహిళా భద్రతను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో 'శక్తి' యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని 1930 టోల్ ఫ్రీతో సైబర్‌నేరాలకు అడ్డుకట్ట వేసి నేరాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. మహిళల భద్రత కొరకు రూపొందించిన శక్తి యాప్, సైబర్ నేరాల నివారణకు అందుబాటులోకి తీసుకువచ్చిన 1930 టోల్ ఫ్రీ నెంబర్ అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ శక్తి యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. శక్తి యాప్ సహాయంతో మహిళలు అత్యవసర పరిస్థితుల్లో ఒక్క క్లిక్‌తో పోలీస్‌ల సహాయం కోరవచ్చునని మహిళల జోలికొచ్చే వారికి తగిన బుద్ధి చెపేందుకు శక్తి యాప్ ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. ఏపీ పోలీస్ డిపార్ట్‌మెంట్ దీనికి భద్రతాపరమైన ఫీచర్లను జోడిరచి రూపొందించిన శక్తి యాప్ మహిళలకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ యాప్ లో వన్ టచ్ బటన్ క్లిక్ చేస్తే పోలీసులు వెంటనే అప్రమత్తమై సంబంధిత ప్రదేశాన్ని గుర్తించి అక్కడికి చేరుకుంటారన్నారు. దీనిలో ల్కెవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లొకేషన్ ద్వారా ఆడియో, వీడియో కంట్రోల్ రూమ్ కు పంపబడుతుంది. తద్వారా పోలీసు అధికారులు తక్షణమే స్పందిస్తారన్నారు. యాప్‌లో ఫిర్యాదుల నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్ట్ చేయడం, అక్రమ కార్యకలాపాల గురించి రిపోర్టు చేయడం, పోలీసు అధికారుల వివరాలు, వారి మొబ్కెల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, భద్రతతో కూడి ప్రయాణం, అత్యవసర కాంట్రాక్ట్ నంబర్స్ వంటి అత్యాధునిక ఫీచర్స్‌ను ఈ యాప్‌లో పొందుపరచడం జరిగిందన్నారు. శక్తి యాప్‌ను మొబ్కెల్ ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకునేలా మహిళలను చ్కెతన్యవంతులు చేయాలని సూచించారు.

సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. సైబర్ నేరగాళ్లు అనేక ఆశ చూపి డబ్బులు కోసం వల వేస్తారన్నారు. డిజిటల్కెజేషన్ యుగంలో ఆన్ల్కెన్ బ్యాంకింగ్ అవసరాలతో పాటు సైబర్ మోసాల ముప్పు కూడా పెరిగింది అన్నారు. సైబర్ మోసానికి గురైనట్లు భావిస్తే 1930 నెంబర్ కు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరు బ్యాంక్ ఖాతాలో నుంచి అయినా డిజిటల్ వాలెట్లు క్రెడిట్ డెబిట్ కార్డుల ద్వారా మోసపూరితంగా నగదు బదిలీనట్లు తెలిస్తే హెల్ప్ ల్కెన్ కు ఫిర్యాదు చేయాలన్నారు. అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్లో మాట్లాడి, ఏద్కెనా స్కీం గురించి వివరాలు అడిగిన వెంటనే మోసపోకుండా సైబర్ నేరగాళ్ల పన్నాగంగా గుర్తించి తక్షణమే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేసేలా ప్రజలలో అవగాహన కల్పించాలని కలెక్టర్ డా. జి లక్ష్మీశ సూచించారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో డిఆర్‌వో యం. లక్ష్మీ నరసింహం, డిఆర్‌డిఏ పిడి ఎన్‌వి నాంచారరావు, సిసిఆర్‌బి సిఐ కెవి కృష్ణ కుమార్, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి జి. జ్యోతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సేవా సంఘం వారి సహకారంతో అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రెడ్డి సంక్షేమ సేవా సంఘం మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గడియార స్తంభం దగ్గర.ఏర్పాటు చేసిన వట్టి చలివేంద్రం దగ్గర తిరునాళ్లకు వచ్చిన భక్తులకుఅన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ యొక్క అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించినటువంటి దాత కీ.శే. కూలూరి పెద్దిరెడ్డి ధర్మపత్ని వెంకట నరసమ్మ జ్ఞాపకార్థం వీరి కుమార్తె కూలూరి పద్మా లక్ష్మి మార్కాపురం రెడ్డి కాలేజీలో లెక్చరర్ గా పనిచేసి ప్రస్తుతము నెల్లూరులో లెక్చరర్ గా పని చేస్తున్నప్పటికీ కార్యక్రమానికి సహకరించిన పద్మాలక్ష్మి కి రెడ్డి సంక్షేమ సేవా సంఘం తరఫున ధన్యవాదాలు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమానికి రెడ్డి సంఘం పట్టణ అధ్యక్షులు తిరుమలరెడ్డి రాంరెడ్డి, రూలర్ అధ్యక్షుడు కుందూరు రమణారెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి ,గుంటక భాస్కర్ రెడ్డి ,కందుల లక్ష్మిరెడ్డి, చిట్టి రెడ్డి నరసింహారెడ్డి, చదలవాడ రామ్ రెడ్డి, హనుమారెడ్డి, కందుల బలరామిరెడ్డి, సాదుల యోగి రెడ్డి, ఎస్. వి రమణారెడ్డి, వెన్న వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, కుందూరు సుబ్బారెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు మిత్రులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సాయం చేసిన వాసవి విజన్ క్లబ్ సభ్యులు

ప్రజా భూమి మార్కాపురం




మార్కాపురం రీజియన్ పరిధిలో వాసవి విజన్ క్లబ్ వారిఆధ్వర్యంలో డాక్టర్ గోళ్ళ వింధ్యా వైష్ణవి వారి సౌజన్యంతో పేద ఆర్య వైశ్య విద్యార్థిని చదువు నిమిత్తం హార్దిక ఇబ్బందులు పడుకున్నజక్కా వెంకట సత్య సాయి ఓజస్విత్ 15000=00.రూపాయలు నువారికి అంద జేశారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ జిల్లా గవర్నర్ గోల్డెన్ స్టార కె సి జి య గంగిశెట్టి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఆర్థికంగా ఇబ్బంది పడుతుంటే వాసవి విజన్క్లబ్తరఫున ఎంతోమంది ఆర్థిక సాయం చేశామని ప్రతి సంవత్సరం విద్యార్థులకు మా సంస్థ తమ ఆర్థిక సాయం చేయడం జరుగు తుందని ఆయన అన్నారుఐ ఈ సీ ఆఫీసర్ గోళ్ళ వరలక్ష్మి రీజియన్ఛైర్మన్నా రాయణ వెంకటేశ్వర్లు క్లబ్ అధ్యక్షులు లింగం పూర్ణ చంద్రరావు, క్లబ్ సెక్రటరీ మోట పోతుల.కిషోర్ కుమార్, క్లబ్ ట్రెజరర్ ధారా సుబ్బారావు పాల్గొన్నారు.

## పదవి వివరణ చేస్తున్న ఉపాధ్యాయుడు మాదాసు రంగనాయకులుకి సత్కారం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం గత 28 సంవత్సరాలుగా ఉపాధ్యాయుని గా ఉండి ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యనందించి, వారి విద్యాభివృద్ధికి సుదీర్ఘకాలంగా కృషిచేసి ఎంతోమంది ఉపాధ్యాయుల మన్న నలు పొంది ఈరోజు పదవి వివరణ చేస్తున్న మాదాసు రంగనాయ కులును జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ హెడ్మాస్టర్ చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతనపలువురు సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం సబ్ –రీజిస్టర్ బాలయ్య విజిలెన్స్ డిపార్ట్మెంట్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.విశిష్ట అతిథులుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ జేఏసీ. ఏపీ వైస్. చైర్మన్ నల్ల పోతుల శ్రీనివాసులు దంపతులు కు శుభాకాంక్షలు తెలియజేశారు. చెన్నయ్య హెల్త్ డిపార్ట్మెంట్, లెక్చరర్ అల్లూరయ్య, యూటీఫ్ నాయకులు సంజీవయ్య, శ్రీరాములు హాజరైనారు.ఎస్ టి యు ప్రకాశంజిల్లా అధ్యక్షులు ఎర్రయ్య సీనియర్ ఉపాధ్యా యులు రమేష్ బాబు ముఖ్య .అతిథిగాహాజరైశుభాకాంక్షలు తెలిపారు.రిటైర్డ్ ఎస్సై సిహెచ్ పోలయ్య, శాయన్న రంగస్వామి గౌడ్, హెచ్ఎం శంకరాచారి సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అరుణ ఉపాధ్యా యులు రజిని భాస్కర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరు ణాల పురస్కరించుకొని ప్రెస్ క్లబ్ లో అన్నదానం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం లోని శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరిం చుకొని మార్కాపురం ప్రెస్,క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిం చిన పెద్దలు, ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవిసుబ్బారావు .ఈకార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూ జే జిల్లా అధ్యక్షులు నూకాని వెంకటరమణ, జిల్లా కోశాధికారి దారివేముల శరణ్ కుమార్ (బాబీ), ప్రెస్,క్లబ్ అధ్యక్షులు డి.మోహన్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు%ఎ% యాడ్స్ ఇంచార్జ్ మల్లికార్జున శర్మ, తదితరులు బాజీ వలి మల్లికార్జున్ అల్లు రెడ్డి రాజు సురేష్ సుబ్బారావు పలువురు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు

## చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలసిన రామచంద్రాపురం వైసీపీ నాయకులు

ప్రజాభూమి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీలు కేంద్ర పార్టీ కార్యాలయం ప్రకటించడంతో పార్టీ పదువులు పొందిన నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజక వర్గ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలసి కృతజ్ఞత తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు యద్దల చంద్రశేఖరెడ్డి, భానుప్రకాష్ రెడ్డిల ఆధ్వర్యంలో మండల పార్టీ కమిటీ, గ్రామ కమిటీ, అనుబంధ కమిటీల నేతలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గజ మాలలతో సత్కరించారు. పార్టీలో మంచి అవకాశం ఇవ్వడం అదృష్టంగా బావిస్తున్నామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రతి గ్రామంలో పటిష్టం చేస్తామని తెలిపారు. పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేసి పార్టీని బలోపేతం చేస్తామని వెల్లడించారు. అనంతరం మోహిత్ రెడ్డి మాట్లాడుతూ పదువులు తీసుకున్న ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి పార్టీ కార్యక్రమాలలో విరివిరిగా పాల్గొనాలని తెలిపారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి, అక్రమాలను ఎప్పటికి అప్పుడు ఎండ గట్టాలి అని సూచించారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి సహకారాలైనా అందిస్తామని, పార్టీకి ప్రతి ఒక్కరి అండ దండలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల అర్జీలకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలి

**రాప్తాడులో జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**

ప్రజాభూమి, అనంతపురము

పలు రకాల సమస్యలపై ప్రజలు సమర్పించే అర్జీలకు నాణ్యమైన పరిష్కార మార్గాన్ని చూపాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వీ. ఆదేశించారు. అనంతపురం నగర సమీపంలోని రాప్తాడు మండల పరిధి ప్రసన్నాయనపల్లి గ్రామం వద్దనున్న ఆర్.జె.సి కల్యాణ మండపంలో రాప్తాడు మండల స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.తో కలిసి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పాల్గొని ప్రజల నుంచి 407 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తీసుకువచ్చారని, ఎటువంటి సమస్యలు లేకుండా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారన్నారు. అర్జీలలో క్లుప్తంగా సమస్యను తెలియజేయాలని, సమగ్రంగా అర్జీ అందిస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పీపుల్స్ ఫస్ట్ (ప్రజలే ముందు) అని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని, ఈ నేపథ్యంలో గతంలో చాలామంది కలెక్టర్ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయటము, మెసేజ్ చేయడం జరుగుతూ ఉండేవని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కొన్ని ఇబ్బందులు, ఆలస్యం జరిగేవని, అందువల్ల సోషల్ మీడియా ఒక టీం ఏర్పాటు చేసామన్నారు. ఈ నెల 23న జిల్లాస్థాయిలో 'పోషణ పక్వాడ' కార్యక్రమాన్ని చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. అలాగే వివిధ అంశాల పైన కలెక్టర్ సూచనలు చేశారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్, శక్తి యాప్ కు సంబంధించి డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలన్నారు.

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గం ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి తమ సమస్యలను తెలియజేయడం జరిగిందని, వీటిలో ఎక్కువ భూ సమస్యలు, నీటి సమస్యలు, పింఛన్ కావాలని, ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డులు, ఇండ్లు కావాలని, ఇలా పలు రకాల సమస్యలతో అర్జీదారులు వచ్చారని, వాటిని జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను పరిష్కరించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మిగిలిన సమస్యలను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు



తీసుకోవాలని కోరారు. అనంత ఆణిముత్యాల ఎడ్యుకేషన్ సొసైటీకి రూ.1,34,116 మెగా చెక్ ను జిల్లా కలెక్టర్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ అనంత ఆణిముత్యాలుకు సంబందించి విరాళాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, "అనంత ఆణిముత్యాలు ఎడ్యుకేషన్ సొసైటీ" విరాళాలను "జిల్లా కలెక్టర్, అనంతపురం,
అకౌంట్ నెంబర్: 1429 1001 1001 235,.. ఐఎఫ్ఎస్ సీ కోడ్ : UBIN0814296కు ఫోన్ పే ద్వారా కానీ, గూగుల్ పే ద్వారా కానీ చెల్లించిన పైకమునకు సంబంధించి రసీదులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంప్రదించి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, రామ్మోహన్, ఆర్డీవో కేశవ నాయుడు, వివిధ శాఖల అధికారులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యాభ్యాసం సాగించాలి

**-ఘనంగా నేతాజీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం సాగించి ఉన్నత శిఖరాల చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. సోమవారం పట్టణంలోని నేతాజీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అధ్యక్షతన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణతో కలిగిన విలువలను ఉపాధ్యాయులు బోధిస్తారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయం, పట్టుదలతో విద్యాభ్యాసం సాగించి భవిష్యత్ లో అగ్రస్థానంలో నిలబడాలని తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మున్సిపల్ చైర్మన్ ఘనంగా సన్మానించారు. అలాగే వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు చైర్మన్ బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేంద్రమ్మ, వార్డు ఇంచార్జ్ మోదా శివ, విద్యా కమిటీ చైర్మన్ పాండురంగ, వైస్ చైర్మన్ రేష్మా, ఉపాధ్యాయులు కృష్ణ మోహన్, సువర్చల, నాగప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రోజురోజుకి దెబ్బతింటున్న పర్యా వరణాన్ని కాపాడుకునేందుకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. సోమవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని సంతేబిదనూరు పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడమే ఉపశమన్నారు. దీని దృష్టిలో ఉంచుకొని మొక్కలు నాటడంతో పాటు వాటిని బాధ్యతగా పెంచి పోషించాలన్నారు. పచ్చదనం పెంపొందించడం వల్ల సకాలంలో వర్షాలు పడి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండవచ్చన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్ నాయక్, జాబేజ్, రాజశేఖర్ రెడ్డి, అనూరాధ, నరసింహమూర్తి, ఉపాధ్యాయులు అశ్వర్థప్ప, చంద్రశేఖర్ రెడ్డి, రవికుమార్, శ్రావణి, విద్యా కమిటీ చైర్మన్ హిదయతుల్లా, హరిపాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిలో అఖియార్ సేవలు ప్రశంసనీయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ఆజాద్ నగర్ మౌలానా ఆజాద్ పాఠశాల అభివృద్ధిలో ఇక్కడ విధులు నిర్వహించిన అఖియార్ సేవలు ప్రశంసనీయమని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప కొనియాడారు. ఇదే పాఠశాలలో 22 సంవత్సరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా అఖియార్ విధులు నిర్వహించి, గత ఏడాది ఏప్రిల్ 23న అనారోగ్యంతో మృతి చెందారని విచారం వ్యక్తం చేశారు. ఆయన జ్ఞాపకార్థం సోమవారం పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి గంగప్ప మాట్లాడుతూ, అఖియార్ ఉపాధ్యాయుడిగా పాఠశాలలో చేరి ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొంది పాఠశాల అభివృద్ధికి ఎనలేని సేవలను చేశారన్నారు.ప్రస్తుతం ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన వర్ధంతిని పాఠశాల వార్షికోత్సవ వేడుకలుగా జరుపుకోవడం అభినందనీ యమన్నారు. ఈ సందర్భంగా అఖియార్ భార్య జబిన్ తాజ్ కు ఘనంగా సన్మానిం చారు. అదేవిధంగా పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు సమ, సి ఆర్ పి లు సల్మా, స్వప్న, ఉష తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తండ్రినే గురువుగా దైవంగా పూజిస్తున్న తనయుడు



ప్రజాభూమి, రామచంద్రపురం

జన్మనిచ్చిన తండ్రినే గురువుగా దైవంగా అనునిత్యం పూజిస్తున్న తనయుడు ఆచార్య హరి. రామచంద్రాపురం మండలంలోని ఎన్ ఆర్ కమ్మపల్లి గ్రామానికి చెందిన ఆచార్య హరి తన తండ్రి శ్రీ బ్రహ్మర్షి వెంకటరత్నం ఆచార్యులు 17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తన తండ్రి శ్రీ దౌపతి దేవి ఆలయంలో ఎన్నో సంవత్సరాలుగా పూజలు చేసి అమ్మవారి కృపతో గురువుగా మారారు. తన తండ్రిని గురువుగా దైవంగా భావించి తను కూడా శ్రీ ద్రౌపదీ దేవి ఆలయంలో ప్రధమ పూజారిగా ఉన్నారు. తన తండ్రి మరణాంతరం తండ్రి యొక్క విగ్రహాన్ని ఏర్పాటు చేసి గురువుగా దైవంగా ప్రతినిత్యం పూజిస్తున్నారు. 17వ వర్ధంతి సందర్భంగా తండ్రి విగ్రహాన్ని అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కాశి, గంగా యమునా జలాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. వర్ధంతికి విచ్చేసిన భక్తులకు 300 మందికి అల్పాహారం, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గురువు దైవాలుగా భావించి సేవ చేయాలని తల్లిదండ్రుల బాటలో మనం ప్రయాణించి సమాజానికి హితువు కలిగేలా పనులు చేయాలని తెలియపరిచారు. తల్లిదండ్రులకు సేవ చేయడం వల్ల సకల పాపాలు తొలగి వంశవృక్షం అభివృద్ధి చెందుతున్న అని తెలిపారు.

## అనంత" జిల్లా జడ్జిని మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురము జిల్లా జడ్జిఈ.భీమారావుని సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం నగరంలోని జిల్లా కోర్టులో సోమవారం సాయంత్రం నూతన జిల్లా జడ్జిగాఈ.భీమారావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

## హిందూపురం వాసికి గిన్నిస్ బుక్ లో చోటు - అభినందించిన చర్చి ప్రతినిధులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని సి అండ్ ఐ జి మిషన్ చర్చ్, మిషన్ కాంపౌండ్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ పి.స్టీఫెన్ రాజ్ కుమారుడు పి.ఇమ్మానుయేల్ రాజ్ కు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కింది. ఆయన 2024 సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు కొరకు 1046 మంది సంగీత కళాకారులు ఒక గంటలోనే కీబోర్డు వాయించి ఇన్స్టాగ్రామ్ లో అప్లోడ్ చేసి విజయం సాధించారు.
ఇటీవల హైదరాబాద్ లో జరిగిన బహుమతుల ప్రధానోత్సవం లో ఇమ్మానుయేల్ రాజుకు ఈ సర్టిఫికెట్, గోల్డ్ మెడల్ బహుకరించారు.ఈ సందర్భంగా సీ అండ్ ఐ జి మిషన్ చర్చ్ మిషన్ కాంపౌండ్ లో ఏర్పాటు చేసిన అభినందన సభలో సంఘ కార్యదర్శి డాక్టర్ ఏ. నాగేంద్ర కుమార్, కోశాధికారి జె.సాల్మన్ రాజ్,సంయుక్త కార్యదర్శి అరుణ్ కుమార్, దేవరాజ్, డీకన్ బోర్డు సభ్యులు ఆంజనేయులు, రూబేన్ పాల్, జార్జి బాబు తదితరులు పాల్గొని భవిష్యత్తులో మరిన్ని రివార్డులు సాధించాలని ఆకాంక్షించారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677